మే 2015
సంపుటి 8
సంచిక 1



ఎడిటర్ & పబ్లిషర్
**సందిరెడ్డి కొండలరావు**
కాకానిపాలెం, అద్దంకి.

Edited & Published and owned by
**S. Kondala Rao**
**Akhil Publications**
Kakanipalem, ADDANKI
Ph : 08593-223862
Cell : 98485 59566
e-mail : gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com

and Printed at
**Saswitha Graphics**
Addanki

Layout & Design
**Real image**
Ongole
Mobile : 86886 42444

# గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

## విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | అరుదైన వ్యక్తిత్వం – 'అన్న'మూర్తిమత్వం --- చిన్నమ్మ | 2 |
| 2. | ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న మోది | 11 |
| 3. | తెలుగు మహిళాలోకంలో మణిపూస – పురంధ్రీశ్వరి | 17 |
| 4. | రత్నానిది కాదు దురదృష్టం... జారవిడుచుకున్న వారిదే | 19 |
| 5. | ప్రకృతి శోభతో అలరారుతున్న మల్లవరం | 24 |
| 6. | ఆంధ్రుల ఆరాధ్యదైవం అన్న యన్‌టిఆర్ | 27 |
| 7. | సహజనటి కన్నాంబ | 34 |
| 8. | 125 సంవత్సరాల మేడే చరిత్ర | 36 |
| 9. | పునర్విశంఖుస్థాపన | 38 |
| 10. | జన్మదిన శుభకామన – కవిత | 40 |

గుండ్లకమ్మ పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
ఏజంట్లకు
మేడే
శుభాకాంక్షలు....
ఎడిటర్ & పబ్లిషర్

Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

# అరుదైన వ్యక్తిత్వం + 'అన్న'మూర్తిమత్వం = చిన్నమ్మ



– దేదీప్య

**"నగృహం గృహమిత్యాహుః గృహిణీ గృహముచ్యతే!**
**తయాహిసహిత స్సర్వాన్ పురుషార్థాన్ సమశ్నుతే॥"**

(గోభిలీయ గృహ్యాసూత్రం 1-2-15)

"గృహము గృహమనబడదు. గృహిణియే గృహము. పురుషుడు ఆమెతో కూడియే పురుషార్థములన్నింటిని అనుభవించును." అని శాస్త్ర ప్రమాణము.

**"పూజనీయా మహాభాగాః పుణ్యాశ్చ గృహదీప్తయః!**
**స్త్రియః శ్రియో గృహస్యోక్తా స్తస్మాద్రక్ష్యాః విశేషతః ॥** (విదురనీతి)

స్త్రీలు పూజింపదగినవారు. విశేషంగా గౌరవింపదగినవారు. పుణ్యవతులు. ఇంటివెలుగులు. ఇంటిసంపదలు, శోభలు. అందువల్ల ప్రత్యేక శ్రద్ధతో పరిరక్షింపదగినవారు.

**చదువన్ నేర్తురు పూరుషుల్ బలెనె శాస్త్రంబుల్ పఠింపించుచో**
**నదమన్ నేర్తురు శత్రుసేనల ధనుర్వ్యాపారముల్ నేర్పుచో**
**నుదితోత్సాహముతోడ నేలగలరీ యుర్విం బ్రతిష్ఠించుచో**
**ముదితల్ నేర్వగరాని విద్దెగలదే ముద్దార నేర్పించినన్.** (చిలకమర్తి)

స్త్రీలు తల్లిదండ్రులు చదివిస్తే పురుషులతో సమానంగా చదవగలరు. విలువిద్య నేర్పిస్తే శత్రువులను అణచివేస్తారు. సింహాసనం మీద అధిష్ఠింపచేస్తే(అధికారం వస్తే) రెట్టించిన ఉత్సాహంతో పరిపాలిస్తారు. అవకాశం కల్పించాలేకాని ఆడవాళ్లు అసాధ్యాన్ని సుసాధ్యం చెయ్యగలరు. అంటే వాళ్లకు తెలియని విద్య అంటూ ఏదీలేదని ఉద్దేశం.

ఈ యథార్థ విషయాన్ని గుర్తించింది కాబట్టే కేంద్రక్యాబినెట్ ఇటీవల మహిళా బిల్లును ఆమోదించింది. ఈ శుభసందర్భంలో ఆధునిక భారత రాజకీయాల్లో దిన దిన ప్రవర్ధమానమౌతున్న ఓ తెలుగు మహిళను గూర్చి ప్రస్తావించుకోవడం అసందర్భమూ కాదు అనౌచిత్యం అంతకంటే కాదు. ఆ మహిళ ఎవరో తెలియని వాళ్లు ఆంధ్రదేశంలో ఎవరూ వుండరు.

**పరివర్తిని సంసారే మృతః కోవా న జాయతే!**
**స జాతో యేన జాతేన యాతి వంశస్సమున్నతిమ్॥** (భర్తృహరి)

అని ఆర్యులు చెప్పినట్లుగా చావు పుట్టుకలతో సతమతమౌతున్న ఈ సంసార

చక్రంలో చనిపోయిన ప్రతివ్యక్తీ తిరిగి పుడతాడు. కాని ఎవరు పుట్టడం వల్ల ఆ వంశం పేరు ప్రతిష్ఠలతో విరాజిల్లుతుందో వారిదే నిజమైన పుట్టుక. అటువంటి వారినే ఒక విధంగా కారణజన్ములనవచ్చు. అంటే జీవితంలో ఏదో ఒక పరమార్థం కలిగి దాన్ని సాధించి తనువు చాలించిన వారని అర్థం. అటువంటి కారణ జన్ముడుగా పేరుగాంచిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు. వారి పుట్టుకతో వారి వంశం ఎంతగా పేరు ప్రతిష్ఠలు తెచ్చుకున్నది తెలుగు నేల మీద పుట్టిన నాటి నేటి తరాలకు చెప్పనవసరం లేదు. ఆ మహానుభావుని పుట్టుక నటునిగా చరిత్ర సృష్టించడం వల్ల, ప్రజానాయకుడిగా తన చిత్తశుద్ధితో, సేవా బుద్ధితో అన్ని వర్గాల ప్రజల అశేష ఆదరాభిమానాలు అందుకోవడం వల్లను, తెలుగు జాతికి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తేవడం వల్లను, చరితార్థమైందని అందరూ అంగీకరించే సత్యం. అలాంటి మహానుభావుణ్ణి ఏ జాతియైనా భేషజాలకు పోకుండా గర్వకారణంగా చెప్పుకుంటుంది. అంతటి ఉన్నత వ్యక్తిత్వం కలిగి ఆంధ్రదేశ చరిత్రలో అఖండకీర్తి ప్రతిష్ఠలతో లిఖింపదగిన నందమూరి తారకరామారావు గారి లక్షణాలు పుణికి పుచ్చుకున్న వ్యక్తి ఆయన గారాలపట్టి శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరి. తల్లిదండ్రులు సహా ఆత్మీయులందరి చేత “చిన్నమ్మ” అని ఆప్యాయంగా పిలువబడే ఆమె ఎవరోకాదు. ఆధునికాంధ్ర రాజకీయాల్లో తనదంటూ ఒక ముద్రవేసుకున్న పరమసాత్వికుడు, రాజకీయ తాత్త్వికుడు, ఇటీవలే రచయితగా మారిన దగ్గుబాటి వేంకటేశ్వరరావు గారి ధర్మపత్ని. నాన్నగారి లక్షణాలు మూర్తీభవించిన ఆ మన చిన్నమ్మ 57వ పుట్టిన రోజున ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లి తండ్రిగారిలా తానూ తెలుగు ప్రజల మరియు దేశప్రజల సేవతో జీవితాన్ని పునీతం చేసుకొని పదికాలాలపాటు ప్రజల హృదయాలలో పదిలంగా నిలిచి ఉండాలని ఒక అభిమానిగా, ఒక అన్నయ్యగా కోరుకుంటూ తండ్రిగారిలా ప్రజాభిమానాన్ని చూరగొనే లక్షణాలు ఆమెకు ఏ స్థాయిలో ఉన్నాయో విశ్లేషించడమే ఆమె పుట్టినరోజు కానుకగా ఈ వ్యాసకర్త అందిస్తున్న అక్షర నీరాజనం.

దేశచరిత్రలో ఒకనాటిది రాచరికపు వ్యవస్థ. నేడున్నది ప్రజాస్వామ్య వ్యవస్థ. వ్యవస్థ ఏదైనా పాలనలో పరమార్థం ప్రజాసంక్షేమం, ప్రజారంజకత్వం. ప్రజలబాగోగుల కోసం పాలకుడు పాటుపడాలన్నది ధర్మశాస్త్ర ప్రవచనం. అందుకే “నావిష్ణుః పృథివీపతిః” అన్నారు. అంటే రాజు సాక్షాత్తూ భగవత్స్వరూపం అని ఉద్దేశం. భగవంతుడు ఏవిధంగా తనను నమ్ముకొన్నవారి కష్టాలు తొలగించి కోర్కెలు తీరుస్తాడో అదేవిధంగా రాజురూపంలో ఉన్న పాలకుడు ప్రజలయోగక్షేమాలు పట్టించుకోవాలి. అంతేకాదు పాలకుడుగా వుండాలి అంటే మరికొన్ని విశిష్టలక్షణాలు కూడ ఉండాలి. వాటినే నేటి భాషలో



అర్థతలనవచ్చు. పాలకుడిని ఆలంకారిక పరిభాషలో(అలంకారశాస్త్ర) నాయకుడు అనవచ్చు. ఆనాయకత్వ లక్షణాలను పేర్కొన్న సంస్కృత అలంకారశాస్త్ర గ్రంథాలలో స్వయంగా ప్రభువైన మన సర్వజ్ఞ సింగభూపాలుడు రచించిన “రసార్ణవ సుధాకరం” అత్యుత్తమమైనది. అందులో నాయకత్వ లక్షణాలను గూర్చి ఇలా చెప్పాడు.

**........తత్ర నాయకో గుణవాన్ పుమాన్।**
**తద్గుణాస్తు మహాభాగ్యమౌదార్యం స్థైర్యదక్షతే॥**
**ఔజ్జ్వల్యం ధార్మికత్వం చ కులీనత్వం చ వాగ్మితా।**
**కృతజ్ఞత్వం నయజ్ఞత్వం శుచితా మానశాలితా॥**
**తేజస్వితా కళావత్త్వం ప్రజారంజకతాదయః ।**
**ఏతే సాధారణాః ప్రోక్తాః నాయకస్యగుణాః బుధైః ॥**

(రసార్ణవసుధాకరం।)

(1) **మహాభాగ్యం** – సర్వాతిశాయి సామ్రాజ్యాధికారం
(2) **ఔదార్యం** – దానము చేయు స్వభావం
(3) **స్థైర్యం** – ఫలప్రాప్తి వరకు ప్రయత్నించడం (ప్రారంభించిన పనిని పూర్తి చెయ్యడం)
(4) **దక్షత** – దుష్కర కార్యాన్ని సైతం త్వరగా పూర్తి చెయ్యడం
(5) **ఔజ్జ్వల్యం** – చూపరుల కళ్లకు సంతోషం కలిగించడం.
(6) **ధార్మికత్వం** – ధర్మమునందాసక్తి కలిగియుండడం.
(7) **కులీనత** – ఆభిజాత్యం (మంచి వంశములో పుట్టడం)
(8) **వాగ్మితా** – సమయోచిత సంభాషణా కౌశలం
(9) **కృతజ్ఞత్వం** – చేసిన మేలు మరవకుండడం



(10) **నయజ్ఞత్వం** – సామ, దాన, భేద, దండోపాయాలు తెలిసియుండడం

(11) **శుచితా** – అంతః కరణ పరిశుద్ధి

(12) **మానితా** – అభిమానం కలిగియుండడం (దీనత్వం లేకుండడం)

(13) **తేజస్విత** – తిరస్కారాలు సహింపకుండుట

(14) **కళావత్త్వం** – విద్యాకుశలత (అన్ని విద్యల్లో ప్రావీణ్యం)

(15) **ప్రజారంజకత్వం** – అన్ని వర్గాల ప్రజల్ని సంతోషపెట్టడం (అందర్నీ ఆకట్టుకోవడం)

సర్వజ్ఞ సింగభూపాలుడు నాటి రాచరికపు వ్యవస్థకు ప్రతినిధిగా పై లక్షణాలు చెప్పినా భారతీయ ధర్మశాస్త్ర అభిప్రాయాల కనుగుణంగానే వాటిని నిర్వచించాడు. ఏ వ్యవస్థలోనయినా ప్రజాపాలకుడికి / నాయకుడికి ఉండవలసిన లక్షణాలు ఇంత విడమరిచి చెప్పిన భారతీయ ఆలంకారికుడు మరొకరు లేరనడంలో అతిశయోక్తిలేదు. పై లక్షణాలు నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్నీ ఒక వ్యక్తిలో చూడాలనుకోవడం అత్యాశే అవుతుంది. అయినప్పటికీ దురభిమాన, దురహంకారాలను దూరంగా పెట్టి నిష్పాక్షికమైన విశ్లేషణ, సమన్వయాలు చేస్తే ఏవో ఒకటి రెండు లక్షణాలు లోపించవచ్చుని కొందరు భావించినా నిండైన పై నాయకత్వ లక్షణాలు పూర్తిగా మూర్తీభవించిన వ్యక్తి యన్.టి.రామారావు అంటే అది ఆయన మీద అవధులు దాటిన అభిమానంతో అన్న మాటలు కావు. అక్షరసత్యాలు. సమకాలీన నాయకుడు కాబట్టి సమన్వయంలో సమస్య ఏమీ రాదు. సత్యాన్ని ఒప్పుకునే సహృదయత ఉండాలి. తప్పక ఔననే సమాధానం వస్తుంది. అలాంటి ఉత్తమ నాయకత్వ లక్షణాలు వారి అమ్మాయి 'చిన్నమ్మ' లో కూడ ఉన్నవో లేవో విశాల హృదయంతో నిష్పాక్షికంగా పరిశీలించిన వారికి స్పష్టమౌతుంది.

దైవికంగా 2004లో రాజకీయాల్లో ప్రవేశించిన చిన్నమ్మ అచిరకాలంలోనే తానేమిటో ప్రపంచానికి తన నోటితో చెప్పుకోకుండానే తన మాట నేర్పు ద్వారాచాటి చెప్పుకుంది. పార్లమెంటు వెలుపల, లోపల ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని రీతిలో పలు అంశాలపై పరిపక్వమైన ప్రతిభాసమన్విత ప్రసంగాలు చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలుగు జాతికి, భారతదేశానికి వన్నె తెచ్చిన ఒక వివేకానంద స్ఫురణం, మరో సరోజినీనాయుడి స్వరూపం మన చిన్నమ్మ.

**"ఆయుః కర్మచ విత్తం చ విద్యానిధనమేవచ ।**
**పంచైతాన్యపి సృజ్యన్తే గర్భస్థస్యైవ జంతునః॥** (హితోపదేశం)

అని పెద్దలు పేర్కొన్నట్లు తల్లి గర్భంలో ప్రవేశించినప్పుడే జీవికి మరణ పర్యంత జీవిత సరళి నిర్దిష్టమై ఉంటుంది. దానికనుగుణంగానే సమయమాసన్నమైనప్పుడు ప్రాణి ఆలోచనలు, ఆచరణలు ఉంటాయి. తన తండ్రి అన్ని సంవత్సరాలు రాజకీయాల్లో అప్రతిహతంగా వెలుగొందినా ఏనాడు ఎటువంటి అధికారపు ఆలోచనలు రాని చిన్నమ్మకు 2004లో అధికార ప్రాప్తి దైవనిర్ణయం. యాదృచ్ఛికంగా అందివచ్చిన అవకాశాన్ని తాను ఏనాడూ దుర్వినియోగం చేసుకోలేదు. బుద్ధిమంతులు ఎప్పుడూ అటువంటి నీచమైన ఆలోచనలు చెయ్యరు. అలాంటి ఆలోచన కూడా రాకపోవడం పూర్వ జన్మ సంస్కార జనితం. "క్వభోగమాప్నోతి న భాగ్య భాగ్ జనః (శ్రీహర్ష 1-102) అని శ్రీహర్షుడు చెప్పినట్లు అదృష్టవంతుడు అన్నిచోట్ల అన్నింటిలోను ఆనందాన్నే అనుభవిస్తాడు. అలాంటి అదృష్టవంతురాలు చిన్నమ్మ. అందుకే భగవంతుడు ఆమెను రామారావుగారి అమ్మాయిగా పుట్టించాడు. పరమసాత్త్వికుడు, నిస్వార్థ నిష్కళంక రాజకీయ తాత్త్వికుడూ అయిన డా॥ వేంకటేశ్వరరావు గారికి భార్యనుగావించాడు. "జరిగే వన్నీ మంచికని అనుకోవడమే మనిషిపని" అని ఆత్రేయ చెప్పినట్లు తన తండ్రి పెట్టిన పార్టీలో అయినవాళ్లే అవకాశం ఇవ్వకపోయినా మహాప్రవాహం లాంటి అఖిల భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశం కల్పించాడు. అంతేకాదు అందులో అడుగు పెట్టిన అచిరకాలంలోనే అందివచ్చిన అవకాశ, అధికారాలతో అంతర్జాతీయ వేదికల మీద అపురూపమూ, అనితర సాధ్యమూ, నాన్యతో దర్శనీయమూ అయిన ప్రసంగాలు చేయించాడు.

"There is a tide in the Affairs of men
Which, taken the flood leads on to fortune
{Julius caeser - Shakespeare}

అని ఆంగ్లమహాకవి చెప్పినట్లు చిన్నమ్మ రాజకీయ ప్రారంభ జీవితంలో జరిగింది.

"The Ultimate measure of a man is not where he stands in moments of comfort and convenience, but where he stands at times of challenge and controversy" {Martin Luther King Jr}

అని మార్టిన్ లూథర్‌కింగ్ చెప్పినట్లు మనిషి మానసిక పటిమను పట్టిచూపేది అతని సుఖసంతోషసౌకర్యాల స్థితికాదు. ఎదురైన సమస్యలు, సవాళ్లు, వివాదాలు, సంక్షోభాలు. కుటుంబంలో, తండ్రి పార్టీలో తమ దంపతులకు ఎదురైన ఆటుపోట్లను అధిగమించి ధైర్యంగా నిలదొక్కుకొని తన స్థైర్యాన్ని నిరూపించుకునే అవకాశం ఇచ్చాడు భగవంతుడు. "గుణాః సర్వత్ర పూజ్యన్తే" అన్నట్లు గుణవంతులకు అన్నిచోట్ల ఆదరణ వుంటుంది. అందుకే చిన్నమ్మకు కాంగ్రెస్‌కు వ్యతిరేకియైన రామారావు గారి అమ్మాయి అయినా కాంగ్రెస్‌లో అంతటి ఆదరణ. భగవంతుడు ఎవరికి ఎలా రాసివుంటే అలా జరుగుతుంది. ఎంతటి గొప్పవాళ్లకైనా ఇది తప్పదు.

**"అవశ్యం భావినో భావాః భవన్తి మహతామపి"** (హితోపదేశం)

కానిది కాదు. అయ్యేది ఆగదు. "యదభావి నతద్భావి భావిచేన్న తదన్యథా (హితోపదేశం)

విశేషమేమంటే చిన్నమ్మ కాంగ్రెస్ పార్టీలో ప్రముఖుల దృష్టిలో రాణకెక్కినా నిగర్వంగా, నిరాడంబరంగానే వుంటుంది. అలా ఉండడం ఆమెకు పుట్టుగుణం. నడమంత్రపు సిరి, అధికారం లభించినవాడు మిడిసి పడతాడు తప్ప చిన్నతనం నుంచే అవి ఎలా ఉంటాయో తెలిసిన వాళ్లకు అందులోనూ సంస్కార వంతులకు అహంకారం ఎందుకు ఉంటుంది? తెలివి గల వాళ్లెవరూ అలా ప్రవర్తించరని విదురుడు చక్కగా చెప్పాడు.

**"అర్థం మహాన్తమాసాద్య విద్యామైశ్వర్య మేవ వా।**
**విచరత్యసమున్నద్ధోయః స పండిత ఉచ్యతే ॥** (విదురనీతి)

(అపారమైన ఆస్తిపాస్తులు, చక్కని చదువు, అధికారము లభించి కూడ ఎవరైతే విర్రవీగరో వాళ్లే తెలివిగలవాళ్లు) మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీలను ఆకట్టుకున్న ఆమెలోని ప్రత్యేకలక్షణాలు ఆమె యొక్క అంకితభావం, వృత్తి నిబద్ధత, స్వాభిమానమూ, పార్టీపట్ల విధేయత, అన్నింటినీమించి పరిపూర్ణత లేదా పరిశుద్ధత (దీనినే సింగభూపాలుడు శుచితా అన్నాడు) అదే ఇంటిగ్రిటి. అంటే ఏ వ్యక్తి అయినా తన విజయాన్ని ఎదుటవాళ్ళకు సేవ (ప్రజాసేవ) చేయడం ద్వారా సాధించాలే తప్ప ఎదుటవాళ్ల జీవితాలను ఫణంగా పెట్టి ఎదగడానికి ప్రయత్నించరాదు. ఈ విషయాన్నే H.Jackson Brown Jr. "Earn your success based on service to others not at the expense of others" అని సమర్థిస్తాడు. ఈ తరంలో మనకు తెలిసి రాజకీయ రంగంలో ఇలాంటి వాళ్లు వేళ్లమీదే ఉంటారు.

ఆ వరుసలో ఆమె నిలబడే రోజు ఎంతో దూరంలో లేదు. కొందరికి నాయకత్వలక్షణాలు పుట్టుకతోటే వస్తాయంటారు. అది



అరుదైన సంఘటన. యన్.టి.రామారావు, రాజశేఖరరెడ్డి లాంటివాళ్లు స్వయంకృషితో రాజమార్గంలో ఎదిగివచ్చినవాళ్లే. అలాంటి జాబితాలోనే చిన్నమ్మను కూడ చేర్చవచ్చు. ఎందుకంటే చిన్నమ్మ రాజకీయంగా తండ్రిపార్టీలో, తండ్రినీడలో ఎదిగిన లేదా ఎదుగుతున్న వ్యక్తి కాదు. కొన్ని ప్రత్యేకపరిస్థితుల్లో దైవికంగా బిజేపి పార్టీలో మొక్కగా మొదలై స్వయంశక్తితో చేవగల మానుగా మారుతున్న పార్టీపట్ల విధేయత, అంకిత భావమున్న మహామహిళా శక్తి. “మౌనంగానే ఎదగమని మొక్క మనకు చెబుతుంది. ఎదిగినకొద్దీ ఒదగమనే అర్థమందులో ఉంది” అన్న వాక్యానికి ప్రతిరూపం చిన్నమ్మ. Leaders are not born they are made. They are made just like anything else... through hard work. That is the price we have to pay to achieve that goal or any goal (Vince Lombardi)

నిజమైన నాయకుడెప్పుడూ కష్టించి పైకి వస్తాడు తప్ప ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో లేదా తనవంచనతోనో వృద్ధిలోకి రాలేడు. ఒకవేళ అదృష్టం కలిసి వచ్చి ఉన్నతస్థితికి చేరుకున్నా స్టాక్ మార్కెట్టులో మూలాలు బలంగా లేకుండా బలవంతంగా ఎగదోయబడ్డ కంపెనీల షేరు ధర మాదిరిగా ఒక్కసారిగా కుప్పకూలడం తథ్యం. ఆ పతనసమయంలో ఎవరి మద్దతు లభించదు. అందుకే మన రాష్ట్ర రాజకీయాల్లో ఒక యన్.టి.ఆర్., మరో వై.యస్.ఆర్.లు మాత్రమే నిలదొక్కుకోగలిగారు. ప్రజలచేత ‘శహభాష్’ అని ప్రశంసింపబడ్డారు. ఇప్పుడు అదే వరుసలో నిలబడే అర్హతను సాధించడానికి చిన్నమ్మ చిత్తశుద్ధితో ఎంతగానో పరిశ్రమిస్తున్నది. భగవంతుడు ఆమెకు తండ్రిలాగే పరిపూర్ణ నాయకత్వ లక్షణాలను, సింగభూపాలుడు పేర్కొన్న ‘ఔజ్జ్వల్య’ వరాన్ని ఇవ్వడం యాదృచ్ఛికమైనా అదియథార్థం.

"Leadership is not a oneday thing. It is a constant commitment to excellance, a habit, a Daily practice" అని ఎవరో పేర్కొన్నట్లు బహుముఖీనమైన ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తూ దినదిన ప్రవర్ధమానమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటున్నది.

**“జిహ్వాగ్రేవర్తతే లక్ష్మీః జిహ్వాగ్రే మిత్రబాంధవాః ।**
**జిహ్వాగ్రే బంధన ప్రాప్తిః జిహ్వాగ్రే మరణం ధ్రువం॥** (నీతిశాస్త్రం)
**నాదాతవ్యం నదాతవ్యం నకర్తవ్యంచ కించన ।**
**సాన్త్వమేకం ప్రయోక్తవ్యం సర్వం తస్యవశేజగత్॥**
(కలి విడంబనం)
**దాతృత్వం ప్రియ వక్తృత్వం ధీరత్వముచితజ్ఞితా।**
**అభ్యాసేన నలభ్యన్తే చత్వారః సహజా గుణాః ॥** (నీతి శాస్త్రం)
**ప్రియవాక్యప్రదానేన సర్వేతుష్యన్తి జన్తవః ।**
**తస్మాత్తదేవ కర్తవ్యం వచనే కా దరిద్రతా ॥** (చాణక్యుడు)

**ప్రస్తావ సదృశం వాక్యం స్వభావ సదృశీం క్రియాం।**
**ఆత్మశక్తి సమం కోసం యో జానాతి స పండితః ॥**

(నీతి శాస్త్రం)

మన నాలుక మీద లక్ష్మి వుంది. స్నేహితులు, బంధువులు నోటిమాటతోటే ఏర్పడతారు. నోరు జారితే కటకటాలపాలు కావచ్చు. కాలయముడి దగ్గరికీ చేరవచ్చు. మనం ఒకరికి ఏమీ ఇవ్వనక్కరలేదు. తీసుకోనక్కరలేదు. అవతలివాళ్లకు ఏ పనీ చెయ్యనవసరం లేదు. ఒక్క ఓదార్పుమాట చెబితే అందరూ మన సొంతమౌతారు. అవతలివాళ్లకు పెట్టేగుణం, చక్కగా మాట్లాడగలగడం, ధైర్యమూ, ఉచితానుచిత జ్ఞానమూ నేర్చుకుంటే వచ్చేవి కావు పుట్టుకతోటే వస్తాయి. ఒక తియ్యని మాటతో సమస్త జీవులు సంతోషపడతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ దాన్నే పాటించాలి. నోటిమాటతో మనకు వచ్చే నష్టం ఏమీ లేదు. సమయోచితంగా మాట్లాడ్డం, స్థాయికి తగ్గపని, శక్తికి మించని కోపం ఎవరికైతే ఉంటాయో వాళ్లే బుద్ధిమంతులు. అని భారతీయ ప్రాచీన మహర్షులు వెలిబుచ్చిన లక్షణాలు ఎంతో అదృష్టం వుంటే తప్ప అలవడవు. చిన్నమ్మను సన్నిహితంగా పరిశీలించినవారికి, ఆమె ప్రసంగాలను గమనిస్తూ విషయ విశ్లేషణ చేస్తున్నవారికి ఆమె యొక్క విశిష్టవ్యక్తిత్వము, అరుదైన మాటతీరు అవగతమై వుంటుంది. సింగభూపాలుడు పేర్కొన్న వాగ్మిత, కళావత్త్వం కలగలిసి చిన్నమ్మ మాటతీరులో శిల్పం చెక్కాయి. తననెవరైనా అభిమానంతో 'చిన్నమ్మా' అంటే చాలు ఎంత ఆనందమో ఆమెకు. నాన్నగారిని 'అన్న'గా చూచుకున్న తెలుగు ప్రజలు తనని 'చిన్నమ్మా' అని పిలవడమే తనకిష్టమంటుంది. తను కూడ తనని పలకరించిన ప్రతి ఒక్కరినీ చిన్న,పెద్ద అనే తర, తమ భేదం లేకుండా ఆప్యాయంగా పలకరించి పరామర్శిస్తుంది. A greatman show his greatness by the way he treats littlemen (Carlyle) గొప్పవాళ్ల గొప్పతనం చిన్నవాళ్లతో మెలిగే తీరుతో బయటపడుతుంది అని ఒక ఆంగ్లకవి చెప్పినట్లు ఏ వ్యక్తియైతే తాను ఉన్నతస్థితికి చేరుకొని కూడ కృతజ్ఞతతో తనకాస్థితి కల్పించినవారిని గుర్తుంచుకుంటారో వాళ్లే నిజంగా గొప్పవాళ్లు. అందుకే సింగ భూపాలుడు 'కృతజ్ఞత్వ' లక్షణాన్ని గూడ నాయకత్వంలో ఒక భాగమన్నాడు. అలా గాకుండా షేక్స్పియర్ జూలియస్ సీజరులో చెప్పినట్లు అందర్నీ నిచ్చెనలా వాడుకుని తానుపైకి వచ్చి ఆ నిచ్చెనని విసరివేసినట్లు ప్రజలను మరచిపోతారో అటువంటి వ్యక్తులు కృతఘ్నులుగా మిగిలిపోతారు. మనిషిలో ఏ అవగుణాన్నైనా భరించవచ్చుకాని కృతఘ్నతని మాత్రం భరించడం చాలా దుర్భరం అంటాడు ఆ మహాకవి. అందుకేనేమో సింగభూపాలుడు 'కృతజ్ఞత'కి అంతప్రాధాన్యమిచ్చాడు. అటువంటి కృతజ్ఞత అనేది రామారావుగారిలో వుంది వారి అమ్మాయిలోనూ వుంది. అంతేగాదు నాన్నగారిలాగా తాను కూడా ఏ వ్యక్తిని గురించైనా మంచిమాటే అంటుంది తప్ప ఆ వ్యక్తి లోని అవగుణం జోలికి పోదు. ఇది ఉత్తమ నాయకత్వం లక్షణం. ప్రపంచవ్యాప్తంగా అందరూ అంగీకరించిన విషయం యిది.

I WILL SPEAK ILL OF NO MAN, AND SPEAK ALL THE GOOD KNOW OF EVERYBODY I (BENJAMIN FRANKLINS)

(నాకు తెలిసిన ఏ వ్యక్తిని గూర్చియైనా నేను మంచిగానే చెబుతాను తప్ప చెడుగా మాట్లాడను)

**లోకే లోహేభ్యః కఠినతరాః ఖలు స్నేహమయా బన్ధనపాశాః**

(భట్టబాణుడు)

(ఆప్యాయతతో కట్టివేసే తాళ్లు ఉక్కు సంకెళ్లకంటె బలమైనవి / గట్టివి, అని ఓ సంస్కృత మహాకవి చెప్పిన సత్యం చిన్నమ్మ పలకరింపులో ప్రస్ఫుటమౌతుంది. అందుకే ఒకసారి ఆమెతో మాట్లాడిన వారు మరలా ఆమెను చూడాలని, పలుకరించాలని ఎదురుచూస్తారు. అంతేకాదు ప్రతిపక్షం కూడ స్వపక్షం కావాల్సిందే. అది భగవంతుడు ఆమెకిచ్చిన అరుదైన అనితరసాధ్యమైన వరం. అహంకారం చిన్నమ్మకు ఆమడదూరం. అలాగని అభిమాన విషయంలో రాజీపడదు. తిరస్కారాన్ని సహించదు. వీటినే సింగభూపాలుడు "మానిత, తేజస్వితా" అనే లక్షణాలుగా పేర్కొన్నాడు. ఈ రెండు లక్షణాలు చిన్నమ్మలో ఉన్నాయనడానికి సాక్ష్యం 2004లో తాను పార్లమెంటులో ప్రవేశించిన క్రొత్తలో ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ పునరుద్ధరణ చర్చ సందర్భంలో తన తండ్రిని ఎవరో విమర్శిస్తున్న సమయంలో అభిమానంతో ఆ చర్చను బాయ్‌కాట్ చెయ్యడం, ఆ తర్వాత సోనియా మేడమ్ అభినందించి అనునయించడం గమనించిన వారికి చిన్నమ్మలోని 'మానిత, తేజస్వితా'లు కనిపిస్తాయి. అందుకే చిన్నమ్మకి శత్రువులంటూ ఎవరూ ఉండరు. వాళ్లవాళ్ల వైయక్తిక భావబలహీనతల కారణంగా ఆమెను శత్రువుగా భావిస్తారేమోకాని ఆమె స్వభావం అజాతశత్రుత్వం. ఇది అలంకారశాస్త్ర పరిభాషలో ధీరోదాత్తగుణం. రాజకీయాల్లో ఆమె చరితను, నడతను, తీరును విమర్శించిన వారు లేరు.

"ANATION GETS THE LEADER THAT DESERVES"

అని అన్నట్లు ఏ జాతియైనా తనకు తగ్గ నాయకుణ్ణి పొందుతుంది. తెలుగుజాతి, భరతజాతి తనకు తగిన నాయకత్వాన్నే ఇప్పటి వరకు పొందుతూ వస్తున్నది.

**"అపూజ్యాః యత్రపూజ్యన్తే పూజ్యానాంచ వ్యతిక్రమః।**
**త్రీణి తత్ర భవష్యన్తి దుర్భిక్షం మరణం భయం॥** (మనుస్మృతి)

అన్న ఆలోచనా ధోరణిగల భరతజాతి, తెలుగుజాతి అదనుచూచి అర్హులకే అధికారం అందిస్తుంది. అలాజరగని నాడు



దేశంలో కరువు కాటకాలు తాండవిస్తాయని మనుధర్మశాస్త్ర ప్రవచనం. నేటి ప్రజాస్వామ్యవ్యవస్థలో అన్ని విధాల యోగ్యులయిన వారికే ప్రజలు పట్టం కట్టిననాడు దేశం, ప్రజలు సస్యశ్యామలమై పాడిపంటలతో కళకళలాడుతూ వుంటారని మన ప్రాచీన మహర్షుల ప్రగాఢవిశ్వాసం. అంటే ఏ దేశంలోనైనా ఎప్పుడైనా అనావృష్టి, కరువు లాంటి ఉపద్రవాలు సంభవించాయంటే వారి ఉద్దేశ్యంలో పాలకుడు తగినవాడు కాదని కావచ్చు. ఇది కొంతమంది ఆధునిక ఆలోచనా దృక్పథం గల హేతువాదులకు నచ్చకపోవచ్చుగాని కొంచెం ఓపికతో పరిశీలిస్తే వాళ్ల అంతరాత్మ ఔనంటుంది. కొన్ని కోట్లమంది ప్రజల బాగోగులను చూడవలసిన వ్యక్తి సాక్షాత్తు భగవత్స్వరూపం. ఆ స్వరూపానికి అంకితభావం, శుచిత్వము, నిబద్ధత లాంటి శాస్త్రోక్తలక్షణాలు లేని నాడు అధికార స్థానానికి అనర్హుడు. అటువంటి అనర్హుడు అధికారం పీఠం పై వుంటే ప్రకృతి వైపరీత్యాలు తప్పవు. అధికారయోగ్యత అనేది 'అణకువ' ఉన్నవాళ్ళకే వుంటుంది. అహంకారానికి ఉండదు.

HE THAT CANNOT OBEY, CAN NOT COMMAND [BENJAMIN FRANKLIN]

ఇది తెలియక కొంతమంది దురహంకారంతో దురుసుగా ప్రవర్తించి ఉన్మత్త ప్రలాపాలతో చేజేతులా అందివచ్చిన అధికార అవకాశాలను జారవిడుచుకుంటారు. చిన్నమ్మకు భగవంతుడు ఆ ఓర్పు, నేర్పు ఇచ్చాడు. **"క్షమా గుణవతాం బలం"** అన్నాడు విదురుడు. అంటే గుణవంతులకు ఓర్పే బలమని యర్థం. ఓర్పు చిన్నమ్మకు సహజాత లక్షణం. అది సహజసంపద. **"ఓర్పు అమ్మనుంచి, నేర్పు నాన్న నుంచి అలవర్చుకున్నానని"** చెబుతుంది చిన్నమ్మ. చిన్నమ్మ ఆ మాట అంటున్నప్పుడు నాకు హెరాల్డ్ జనీన్ చెప్పిన LEADERSHIP CAN NOT REALLY BE TAUGHT. IT CAN ONLY BE LEARNED. "నాయకత్వం అనేది నేర్చుకుంటే వచ్చేదే కాని ఒకరు నేర్పితే వచ్చేది కాదు" అన్న మాటలు స్ఫురణకు వస్తాయి. ఎందుకంటే ఓర్పు, నేర్పు నాయకత్వానికి రెండు కళ్లు. ఆ రెంటిని తాను నేర్చుకున్నానని చెప్పిందే తప్ప అమ్మ, నాన్న చెప్పారని అనలేదు. నాయకత్వ కాంక్ష ఉన్నవాళ్లు ఓర్పును ఒంటబట్టించుకోవాలి. నేర్పుని నిరూపించుకోవాలి. తనకిష్టమున్నా లేకున్నా కొన్నింటిని భరించగలగాలి. అవి నేటి ప్రజాస్వామ్యంలో తప్పనిసరి.

"A REAL LEADER FACES THE MUSIC, EVEN WHEN HE DOES NOT LIKE THE TUNE [ANON]

అన్నవాక్యంలోని అంతరార్థం ఇదే.

చిన్నమ్మలో అందరినీ ఆకట్టుకునే మరో గుణం/నాయకత్వ లక్షణం తాను  ఏనాడు, ఎవరిమీద అధికార దర్పం ప్రదర్శించక పోవడం. అది ఆమె తండ్రి నుంచి వారసత్వంగా పొందిన సహజరీవి. రామారావు గారిని ప్రత్యక్షంగా సన్నిహితంగా చూచినవారికి ఇది అనుభవగోచరం. రామారావు గారిలో రాజఠీవి సహజంగా కనిపిస్తుందే తప్ప ఆయన దర్పాన్ని తెచ్చిపెట్టుకోరు. అదే లక్షణం చిన్నమ్మను సన్నిహితంగా గమనించిన వారికి స్పష్టమౌతుంది. పాలకుడిలో ప్రథమంగా ప్రజలను ఆటక్టుకునే లక్షణం అదే. దాన్నే ఛరిష్మా అనవచ్చు. పాలకుడు ప్రజలకు అధికారిగా కనిపించాలే తప్ప అధికారదర్పం కనపడకూడదు. ప్రజాస్వామ్యంలో అటువంటి స్వభావం వ్యతిరేకతను తెచ్చిపెడుతుంది. దాన్నే స్టాక్ మార్కెట్టు పరిభాషలో చెప్పాలంటే **"మార్కెట్ పర్సెప్షన్"** అంటారు. రాజకీయ పరిభాషలో **క్రెడిబిలిటీ**. అంటే విశ్వసనీయత అనవచ్చు. దీన్నే రసశాస్త్రంలో లావణ్యం అంటారు. వీటికి ఒక స్పష్టమైన నిర్వచనం అంటూ ఉండదు. అనిర్వచనీయమైన అద్భుత ఆకర్షణ గుణం అని అంటే తప్పుకాదేమో! అటువంటి లక్షణ మున్న వాళ్లు ఏ రంగంలో ఉంటే ఆ రంగంలో నాయకత్వాన్ని పొందుతారు. ఇటువంటి లక్షణం ఉన్నవాళ్లు ఇతరులను ప్రభావితం చేస్తారే తప్ప ఇతరులను శాసించరు. ఐ.టి.రంగంలో మనదేశంలో నారాయణమూర్తి ప్రపంచంలో బిల్‌గేట్స్‌లో ఉన్న లక్షణం ఇదే ఆరంగంలో వాళ్లను గూర్చి మార్కెట్టు భావన అటువంటిది. [PERCEPTION] THE KEY TO SUCCESSFUL LEADERSHIP TODAY IS INFLUENCE, NOT AUTHORITY [KENNET BLANCHARD]

నాయకుడిగా విజయం సాధించాలంటే ప్రజలను ప్రభావితం చెయ్యాలే తప్ప వాళ్లమీద పెత్తనం చెయ్యకూడదు.

వారసత్వంగా తండ్రి నుంచి భౌతికంగా సంక్రమించిన వర్చస్సుతో పాటు ఆయన ఆలోచనలను, ఆశయాలను, చిత్తశుద్ధిని, సేవాబుద్ధిని అకుంఠిత దీక్షాతత్పరతను, పట్టుదలను, అభిమానాన్ని ప్రజల ఆదరణని, సొంతం చేసుకున్న చిన్నమ్మ సహజాతంగా వచ్చిన మల్లెపువ్వులాంటి చక్కని చిరునవ్వే (హృదయంనుంచి వచ్చిన నవ్వు మల్లెపువ్వులా గుబాళిస్తే, అంగిట్లో నుంచి వచ్చిన నవ్వు ఉల్లి పువ్వులా వెగటు పుట్టిస్తుంది) తన విజయచిద్విలాసంగా, ఆధునిక దేశ, రాష్ట్ర



రాజకీయ వినీలాకాశంలో కీర్తి చంద్రికలు వెదజల్లుతూ భవిష్యత్తులో రాష్ట్ర / దేశ ప్రజలకు వెలితిలేని, వెలకట్టలేని నాయకత్వాన్ని అందించాలని అందిస్తుందని అందుకు నవగ్రహాత్మకుడైన కాలపురుషుడు తన ఆశీస్సులు అన్నివేళలా అందించాలని మనసార కోరుకుంటూ మన చిన్నమ్మను గూర్చి ఓ సంస్కృత పెద్దకవి చెప్పిన శ్లోకాలతో ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

(1) **హే మాన్యాః మహనీయమణ్డన**
**మహోమానాఙ్కనైర్మండితాః**
**శ్రీమద్భారత గౌరవ ప్రతికృతి ప్రస్థాపనే సంస్థితాః ।**
**సౌభాగ్యాద్ధి తవాగమేన నితరాం ధన్యాః కృతజ్ఞాఃవయం**
**సానన్దం విని వేదయామ ఇహతే స్వాగతం సుస్వాగతమ్॥**

గొప్పవైన ఎన్నో పురస్కారాలు అందుకున్న ఓ పూజ్యులారా! భారతదేశ ప్రతిష్ఠను నిలబెట్టుట యందు ఉద్యుక్తురాలవైన నీ యొక్క రాకచేత అదృష్టవంతులమైన మేము ధన్యతనొంది కృతజ్ఞతతో అమంద ఆనందంతో స్వాగతిస్తున్నాం. స్వాగతం, సుస్వాగతం.

(2) **సత్యం భారతవర్షశిక్షణనయే స్పష్టం భవత్కౌశలం**
**విశ్వేసంప్రతినేతృభిః ప్రతిపదం శిక్షార్థిభిశ్చాదృతమ్ ।**
**తస్మాదామరికావరేణ్య మహిళా లారా ముసాశ్వే మన్త్రితా**
**వ్యాఖ్యానం భవతీహ తత్రయదదాత్ తన్నః పరం గౌరవం॥**

భారతదేశ విద్యారంగంలో మీరు ప్రదర్శించిన నైపుణ్యం అందరికీ తెలిసిన సత్యం. ప్రపంచవ్యాప్తంగా నేతలందరు, విద్యార్థులలో సహా మీ నైపుణ్యాన్ని ఆదరించారు. అందువల్లనే అమెరికా ప్రథమ మహిళ (అప్పటి) లారాబుష్ ఆహ్వానం అందుకున్న మీరు మాకు గర్వకారణంగా నిలిచారు.

(3) **తస్మాదద్యన కేవలం మతిమతామాన్ధ్ర ప్రదేశః పరం**
**సంపూర్ణం మహనీయ భారతమిదం గర్వేణ సంజృమ్భతే।**
**సర్వేభారత వాసినస్తవ గుణగ్రామస్యగానం తతః**
**కుర్వన్తః ప్రణమన్తి నామ భవతీం తుభ్యం ప్రణమాఞ్జలిః ॥**

మీరు అందుకున్న పై గౌరవం కారణంగా నేడు కేవలం ఒక్క ఆంధ్ర దేశమే కాదు సమస్త భారతావని గర్విస్తున్నది. సమస్త భారతీయులు మీ గుణగణాలను కీర్తిస్తూ నమస్కరిస్తున్నారు. అటువంటి మీకు ప్రణామాంజలి.

(4) **యామాతా గతిముక్తిదాననిరతా సంప్రీతి మన్దాకినీ**
**శాన్తి స్ఫూర్తి వివేక దీప్తి సుషమా సమ్భార తేజస్వినీ।**
**సామాతా ప్రతిబిమ్బితాస్తి భవతీ త్వద్దివ్య రూపాన్తరే**
**హే మాతస్తవ పాదపఙ్కజతలే సుస్వాగతం స్వాగతం॥**

మోక్షప్రదాయిని, గంగా ప్రీతికరీ, శాంతి స్ఫూర్తి, వివేక దీప్తి, శోభాసంభరిత తేజోమయి అయిన ఆ జగన్మాత పార్వతీదేవి నీ రూపంలో మాకు కనిపిస్తున్నది. అమ్మా! మీ పాదపద్మములకు స్వాగతం సుస్వాగతం

(5) **వైదుష్యేణ గుణేన భాతి భవతీ సాక్షాద్దయాభారతీ**
**ఔదార్యేణ మహీయసీ భగవతీ పీతామ్బర ప్రేయసీ।**
**హే మాన్యే! ప్రియభారతస్యతనయే! హే ఆంధ్రలోకామ్బికే!**
**హే డాక్టర్ డి.పురందరేశ్వరి! తవప్రజ్ఞాం నమామో వయమ్॥**

విద్యావైదుష్యము చేత సాక్షాత్తు సరస్వతిలా ప్రకాశిస్తున్నావు / భాసిస్తున్నావు. ఉదారబుద్ధి చేత మహాలక్ష్మిలా వెలుగొందుతున్నావు. ఓ భరతమాత ముద్దుల బిడ్డ ఆంధ్రుల అపర్ణా (పార్వతీదేవి) డా॥ పురంధ్రీశ్వరీ! నీ ప్రజ్ఞా వైదుష్యసంపదకు ప్రణామములు.

*****

## పురంధరేశ్వరిలో ప్రజలు 'ఎన్‌టిఆర్' ను చూసుకున్నారు

ఆమెను చూస్తే ఆమె హృదయ వైశాల్యం ఇట్టే అర్థమైపోతుంది. బహుకొద్ది మందికి మాత్రమే కనిపించే ప్రత్యేక లక్షణాలు ఆమెలో పుష్కలంగా కనిపిస్తాయి. కనిపించిన ప్రతి వ్యక్తిని బాగున్నారా? అంటూ ఎంతో గౌరవంతో పలకరించే ఆ పలకరింపు అందరికీ రావాలంటే వచ్చేది కాదు. ఆ పలకరింపులో హృదయాంతరాల నుండి వచ్చే ఆప్యాయత, వినమ్రత ఆమె స్వంతం. ఎంతో సాదాసీదాగా అందరిలో ఒకరిగా కలసిపోతారు. ప్రతి విషయాన్ని క్షణాలమీద ఆకళింపుచేసుకోవడమే గాక మదిలో శాశ్వతంగా భద్రపరచుకుంటుంది. ఆమె మాట సరళం, మధురం. తాను గొప్పింటి బిడ్డనని ఆమె ఎన్నడూ భావించదు. బాధలలో ఉన్నవారిని ఓదార్చుతుంది. ఆపన్నులను అక్కున చేర్చుకుంటుంది. నూరు పైసల తెలుగుతనం మూర్తీభవించిన చిన్నమ్మ ఆమె. అన్ని రకాల అర్హతలున్నా అతి నిరాడంబరంగా కనిపించే సౌశీల్యం ఆమెకే చెల్లు. ప్రజలు తన వద్దకు ఎంతటి క్లిష్టమైన పని మీద వచ్చిననూ చిటికెలో పూర్తిచేసే కార్యదక్షత ఆమెది. ఒక మనిషిలో అన్ని మంచి లక్షణాలు ఉండడం చాలా అరుదు. దానిని ఆచరణలో పదిమంది కోసం వినియోగించడం చాలా గొప్ప విషయం. ఈ రెండు అంశాలు ఆమెకు వర్తిస్తాయి.

# ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న నరేంద్రమోడీ

**ఇలపావులూరి మురళీమోహన్ రావు**
9059939307



1984 సంవత్సరంలో కేవలం రెండు సీట్లతో పార్లమెంట్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ అటల్ బిహారీ వాజపేయి రాజనీతిజ్ఞత, బుద్ధికుశలత, ఎల్‌కె అద్వానీ వ్యూహ నైపుణ్యత, సమరశీలతలతో అచిరకాలంలోనే 1989, 1991 ఎన్నికలలో 80 సీట్లకు పైగా సాధించి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వంలో అధికారం లోకి రాగలదనే విశ్వాసాన్ని కలిగించ గలిగింది. అయోధ్యలో బాబ్రి మసీదు విధ్వంసకాండ తరువాత అద్వానీ చేపట్టిన రధయాత్ర భారతీయ జనతాపార్టీని ప్రజలకు మరింత చేరువ చేసింది అనడంలో సందేహం లేదు. మైనారిటీ ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా పూర్తికాలం కొనసాగించిన రాజకీయ దురంధరుడు పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలను అమలుచేసి దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచినా, సంస్కరణ ఫలాలు ప్రజలకు అందకపోవడంతో కాంగ్రెస్‌ను ఓడించి ఎన్‌డిఏను ప్రజలు అధికారంలోకి తెచ్చారు. వాజపేయి ప్రధాన మంత్రి అయినప్పటికి అది కేవలం పదమూడు రోజుల ముచ్చటగా మిగిలింది.

ఆ తరువాత దేవగౌడ, గుజ్రాల్‌ల సారధ్యంలో ఇసుక తక్కెడ, పేడ తక్కెడ లాంటి ప్రభుత్వాలు ఏర్పడి రెండు సంవత్సరాలు నిండకుండానే నూరేళ్ళు నిండిపోగా, మళ్ళీ 1998లో వాజ్‌పేయి నాయకత్వాన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినా, పదమూడు మాసాలకే ఆయువు తీరిపోగా, 1999లో మళ్ళీ ఎన్నికలు జరిగి మళ్ళీ వాజ్‌పేయి నాయకత్వాన ఏర్పడిన



ప్రభుత్వం వాజపేయి చతురత, శిఖరసమాన వ్యక్తిత్వం, అపార అనుభవం కారణంగా అయిదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. అయితే సంకీర్ణ ప్రభుత్వ ధర్మాలను నెరవేర్చడంలో అనేకమైన పొరపాట్లు జరిగి, 2004 నాటికి ప్రజలలో విసుగు జనించి, కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయేకు ప్రజలు పట్టం కట్టారు. ఇది కూడా మైనారిటీ సర్కారే అయినప్పటికీ సోనియా గాంధీ ఆధిపత్యం, ఆర్థిక సంస్కరణలు కొనసాగించడంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రదర్శించిన నేర్పు ప్రజలను ఆకట్టుకొని 2009 సంవత్సరంలో కూడా తిరిగి యూపీయేనే అధికారంలోకి వచ్చేట్లు చేసింది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. యూపీయే ఒకటి మరియు రెండు ప్రభుత్వాలు ఏర్పడటానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యుల సంఖ్య ప్రధాన పాత్ర వహించింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మీద విశ్వాసంతో కాంగ్రెస్ కు ప్రజలు రెండుసార్లు పట్టం కట్టారనేది మాత్రం కాదనలేని నిజం. అయితే.. యూపీయే – 2 ప్రభుత్వం మాత్రం పలు కుంభకోణాలతో, అవకతవకలతో పరువు పోగొట్టుకుంది. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో దుర్మరణం చెందడం మూలంగా, తరువాత ముఖ్యమంత్రులుగా వచ్చిన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి తమ రాజకీయ అసమర్థతో, ఎవరినీ నియంత్రించలేక రాష్ట్రాన్ని తమ శక్తిమేర నాశనం చేశారు. తెలంగాణా ఉద్యమం ఉధృతమై రాష్ట్రం రెండు ముక్కలైపోయింది. తెలుగువారితో పాటు దేశ ప్రజలందరూ తీవ్ర అసహనంతో కాంగ్రెస్ మీద కసి తీర్చుకునే సమయం కోసం ఎదురు చూశారు. సంకీర్ణ ప్రభుత్వాల వలన కలిగే అనర్థాలు ప్రజలు గ్రహించారు.

జాతీయ స్థాయిలో లో లోహపురుషుడు, ఉక్కు మనిషి అని ఖ్యాతిగాంచిన అద్వానీ ప్రాభవం క్రమక్రమంగా క్షీణించింది. ఎన్డీయే కు సారధ్యం వహించగల బలమైన నేత కోసం ఆరెస్సెస్ కాగడా పట్టి గాలించింది. 87 సంవత్సరాల వయసు గల అద్వానీ పై ఆరెస్సెస్‌కు ఆశలు సన్నగిల్లాయి. ఒక వంక కాంగ్రెస్ తమ నాయకుడిగా యువకుడైన రాహుల్ గాంధీని తెరపైకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో భారతీయ జనతా పార్టీకి కూడా యువనాయకత్వం అవసరమని ఆరెస్సెస్ భావించింది. అప్పుడు వారికి కనిపించిన ఆశాదీపం గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా

మూడుసార్లు ఎన్నికైన నరేంద్రమోది గోద్రా అల్లర్ల మసి అంటుకున్నా కూడా, గుజరాత్ ప్రజలు మోదీ సమర్థతకే మూడోసారి కూడా పట్టం కట్టారు. మోది నాయకత్వంలో గుజరాత్ సాధించిన పారిశ్రామిక ప్రగతి, నిలకడగా ఉన్న శాంతి భద్రతలు, దేశ ప్రజలను కూడా ఆకర్షించాయి. దానికి తోడు 12 సంవత్సరాల మోదీ పాలనలో ఏవిధమైన అవినీతి మకిలి లేకపోవడం, బంధుప్రీతి కానరాకపోవడం ప్రజలకు విపరీతంగా నచ్చి, దేశానికి కూడా మోదీ నాయకత్వం అవసరమని ప్రజానీకం గుర్తించింది. ఆరెస్సెస్ ఈ మార్పును స్పష్టంగా గ్రహించగలిగింది.

2014 ఎన్నికలు మోదీ నాయకత్వంలో ఎదుర్కోవాలని ఎన్‌డిఏ నిర్ణయించింది. మోదీ నాయకత్వంలో అనగానే అద్వానీ మద్దతుదారులు, ముఖ్యంగా మురళి మనోహర్‌జోషి, జశ్వంత్ సింగ్, సుష్మాస్వరాజ్ లాంటి సీనియర్ నాయకులు ప్రతిఘటించారు. ఎందుకంటే మోదీ పట్ల ప్రజలకు సదాభిప్రాయం లేదని వారి ఊహ. ప్రజలదృష్టిలో నరేంద్రమోది లౌకిక భావం లోపించిన మతతత్వ వాది అని వారి భయం. మరోపక్క బ్రహ్మచారి అయిన రాహుల్ గాంధీ పట్ల ప్రజలు ఆకర్షితులు కావచ్చని వారి అనుమానం. రాష్ట్రపతిగా ఉన్న ప్రణబ్ ముఖర్జీ... కాంగ్రెస్ పక్షపాతిగా వ్యవహరించి ఎన్‌డిఏ కు సరైన మెజారిటీ రాకపోతే రాహుల్ వైపు మొగ్గు చూపుతాడని కొంతమంది నాయకులు శంకించారు. అంతేకాదు, మెదీ ప్రధాని అయితే, అద్వానీ మద్దతుదారులుగా ముద్రపడిన తమ రాజకీయ జీవితం అంతమైపోతుందని భయపడ్డారు. అయినప్పటికీ ఆరెస్సెస్ చలించలేదు. మోదీని ఎన్‌డిఏ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించింది. ఎన్‌డిఏ లోని సీనియర్ నాయకులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దేశంలోని కొందరు మేధావులు కూడా మోదీ నాయకత్వాన్ని జీర్ణించుకోలేకపోయారు. ప్రముఖ రచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ యూఆర్ అనంతమూర్తి మోదీ దేశ ప్రధాని అయితే తాను ఈ దేశం వదలి వెళ్ళిపోతానని భావోద్రేకంతో ప్రకటించాడు.

ఇప్పటికీ భారతదేశంలో ఏక పార్టీ ప్రభుత్వం ఏర్పడి 30 ఏళ్ళయ్యింది. 1984 ఇందిరాగాంధీ నాయకత్వంలో పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఏర్పడింది. ఇక ఆ తరువాత నుంచి సంకీర్ణ ప్రభుత్వాలే. కలగూరగంప వంటి ప్రభుత్వాలు భాగస్వామ్య పార్టీ నాయకుల కోపతాపాలను చల్లార్చడానికి విలువైన సమయాన్ని వెచ్చించాల్సి వచ్చేది. ప్రమోద్ మహాజన్ అయితే శివసేన అధినేతను ప్రసన్నం చేసుకోవడానికి ఢిల్లీ టు ముంబాయి ప్రతిరోజు చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. ఇక జయలలితను శాంత పరచడానికి చిదంబరం, అంటోని వారానికి రెండు సార్లు చెన్నై తిరగాల్సి వచ్చేది. లాలూ ప్రసాద్, ములాయం, మాయావతిల గొంతెమ్మ కోర్కెల తీర్చడానికి ప్రభుత్వాధినేతలు పడ్డ పాట్లు అన్ని ఇన్ని కావు. చివరకు కమ్యూనిస్టు



పార్టీ నాయకులు కూడా ప్రధాన మంత్రులతో చెడుగుడు ఆడుకున్నారు. వీరి అవినీతిని, అక్రమాలను మౌనంగా సహించాల్సివచ్చేది. పాతికేళ్లుగా ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారు.

అప్పటి వరకు జాతీయ రాజకీయాలతో అనుభవం లేని నరేంద్రమోదీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించబడగానే, దేశవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు. దేశంలో భారతీయ జనతాపార్టీ బలంగా లేని ప్రాంతాల్లో తన దృష్టి సారించాడు. దేశంలో కర్నాటకలో తప్ప పార్టీకి బలంలేదు. అందుకే మోదీ దక్షిణ భారతానికి ముఖద్వారమైన ఆంధ్రప్రదేశ్ మీద కన్నువేశాడు. ఆంధ్రప్రదేశ్‌లో అప్పటికీ.. వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, తెలుగుదేశం మూడోసారి కూడా ఓడిపోవడం ఖాయమని పెద్దఎత్తున అంచాలు ఉన్నాయి. పత్రికలు, దేశంలో ఉన్న అన్ని సర్వే సంస్థలు వైఎస్సార్‌పార్టీ గెలవడం, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తప్పదని ఘోషిస్తున్నాయి. అటువంటి రోజుల్లో హైదరాబాద్ పర్యటనకు వచ్చిన మోదీ ఒక బహిరంగసభలో నందమూరి తారకరామారావును ప్రశంసించడమే కాకుండా, తెలుగుదేశంపార్టీతో పొత్తుకు సంకేతాలు పంపించడం యెల్లరను ఆశ్చర్యంలో ముంచెత్తింది. రాష్ట్ర బిజేపీ నేతలు చంద్రబాబు తో పొత్తును బహిరంగం గానే వ్యతిరేకించారు. చంద్రబాబును నమ్ముకుంటే కుక్కతోక పట్టుకొని గోదారిలో ఈదినట్లేనని తీవ్రంగా విమర్శించారు. అయినాసరే, తెలుగుదేశంతో పొత్తుకే మోదీ మొగ్గుచూపించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. మోదీ అంచనా తప్పు కాలేదు. తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొని ఆంధ్ర, తెలంగాణా రెండు




రాష్ట్రాల్లో భారతీయ జనతాపార్టీ భారీగా లాభపడింది. సీమాంధ్రలో రెండు పార్లమెంట్ సీట్లు సాధించింది.

ఇక దేశవ్యాప్తంగా చూస్తే మోదీ మ్యాజిక్ మహాద్భుతంగా పనిచేసింది. దేశంలో పేరు, విశ్వసనీయత కలిగిన సర్వే సంస్థలన్నీ కేంద్రంలో మళ్లీ సంకీర్ణం తప్పదని, బీజెపికి 170 సీట్లు, మొత్తం ఎన్‌డిఏకి 225 నుండి 250 సీట్ల వరకు రావచ్చని అంచనాలు కట్టాయి. కానీ, అందరి అంచనాలను తల్లక్రిందులు గావిస్తూ 30 సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారిగా, కేంద్రంలో ఏకపార్టీ పూర్తిస్థాయి ఆధిక్యత సాధించింది. అంతేకాదు, మొట్టమొదటిసారిగా 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ అత్యంత తక్కువ స్థానాలు.. కేవలం 44 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

కేంద్రస్థాయిలో ఏమాత్రం పాలనానుభవం లేకపోయినా, ప్రధానిగా ఎన్నిక కాగానే మోదీ తన రాజనీతిజ్ఞతను ప్రదర్శించాడు. పొరుగునే ఉన్నప్పటికీ భారత్‌పై శతృత్వభావాన్ని చూపుతున్న పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మొదలైన సార్క్ దేశాల అధినేతలను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాడు మోదీ. అది ఎవరూ ఊహించనిది. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్యం బలంగా వెళ్లూనుకోవడం – నిరంతరం సైనిక తిరుగుబాట్లు, అంతర్గత కల్లోలాలతో అట్టుడుకుతున్న సార్క్ దేశాల అధినేతలు.. మోదీ ఆహ్వానం అందగానే ప్రమాణస్వీకారోత్సవానికి రెక్కలు కట్టుకొని వాలిపోవడం పదవిలోకి రాకముందే మోదీ సాధించిన ఘనవిజయంగా వర్ణించవచ్చు. పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ మాతృమూర్తికి బట్టలు పంపి మోదీ పాకిస్థాన్‌తో సుహృద్భావ సంబంధాలు ఆశిస్తున్నట్లు సంకేతాలు పంపాడు. అలాగే తరువాత భూటాన్, నేపాల్ పర్యటించి ఆయా దేశాలకు ఆర్థికసాయం ప్రకటించాడు. రిపబ్లిక్ దినోత్సవాలకు అమెరికా అధ్యక్షుడు బరక్ ఒబామాను ఆహ్వానించడమే కాక ఒబామాను 'మిస్టర్ బరాక్' సంబోధించడం ద్వారా మేము మీకు ఏమాత్రం తీసిపోమని, మీకంటే తక్కువ వాళ్ళం కాదని, ముఖం మీదే హెచ్చరించనట్లయింది. గతంలో ఏ భారత ప్రధానమంత్రి అధ్యక్షుడిని పేరుతో పిలువలేదట.

ప్రధానిగా మోదీ సమయపాలనకు ప్రాధాన్యం ఇచ్చారు. గత ప్రభుత్వాల కాలంలో మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం వేళ ఆలస్యంగా ఆఫీసుకు వెళ్ళి సాయంత్రం చాలా త్వరగా ఇంటికి వెళ్ళిపోయే సంస్కృతికి స్వస్తి పలికారు. మంత్రులు, అధికారులు ఖచ్చితంగా పనివేళలు పాటించాలని ఆదేశించారు. మొదట్లో చాలామంది ఈ ఆదేశాలు చాలా తేలికగా తీసుకున్నారు. కానీ మోదీ ఊరుకోలేదు. ఆఫీసులను స్వయంగా తనిఖీచేశారు. పనివేళలు పాటించని వారిని తీవ్రంగా హెచ్చరించారు. మోదీ సీరియస్‌నెస్‌ను గ్రహించిన మంత్రులు, అధికారులు తొందరగానే దారిలోకి వచ్చారు. అంతేకాదు పనిలో, నిర్ణయాలు తీసుకోవడంలో

వేగం పెంచాలని పదే పదే హెచ్చరించడం ద్వారా పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారని చెప్పవచ్చు. గత ప్రధానులకు మోదీకి చాలా తేడా ఉందని గ్రహించడానికి ఎంతో సమయం పట్టలేదు.

ప్రధానిగా మోదీ సాధించిన విజయాలు చాలా ఉన్నాయి. రాజకీయ విజయాల విషయానికి వస్తే సాధారణ ఎన్నికల తరువాత పలు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో బిజెపి ఘనవిజయాలు సొంతం చేసుకోవడం



విశేషంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా మహారాష్ట్రలో సంకీర్ణమైన ప్రభుత్వానికి బిజెపి నేతృత్వం వహించడం పెద్ద విజయం. అలాగే జమ్మూకాశ్మీర్‌లో పిడిఎఫ్‌తో కలసి అధికారం చేజిక్కించుకోవడం మోదీ విజయమే. అయితే ఢిల్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం పొందడం మాత్రం మోదీ జీర్ణించుకోలేని అపజయంగా చెప్పుకోవాలి.

మోదీ ఇచ్చిన స్వచ్ఛభారత్ పిలుపుకు విశేష ఆదరణ లభించింది. వీధులు, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న మోదీ ఆకాంక్షను గౌరవిస్తూ తరతమబేధం లేకుండా ప్రజలు, సెలబ్రేటీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అలాగే భారతదేశంలో వాడే ప్రతివస్తువు భారతదేశంలోనే తయారుకావాలని మోదీ కల. అందుకే మేక్ ఇన్ ఇండియా అనే పిలుపు పలువురి పారిశ్రామికవేత్తను ఆకర్షించింది. గత ప్రభుత్వాల హయాంలో భారీగా పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలు మోదీ ప్రభుత్వంలో చాలా వరకు దిగివచ్చాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినంతమేర తగ్గకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాగే కలిగినవాళ్ళు, అవసరం లేనివాళ్ళు గ్యాస్ సబ్సిడీ వదులుకోవాలని మోదీ ఇచ్చిన పిలుపుకు పెద్దఎత్తున స్పందన లభించింది. ప్రధానిగా మోదీ అధికారపగ్గాలు చేపట్టిన నాటి నుండి ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారనడంలో సందేహం లేదు. అభివృద్ధిచెందిన దేశాల సహకారంతో ఉత్పత్తి రంగాలను కొత్తపుంతలు తొక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశాలవారీగా నిర్దిష్ట ఎజెండాతో ఆయా దేశాలతో నీరసించిన సంబంధాల పునరుద్దరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన పాలన 12 టూర్లు, 24 ఒప్పందాలుగా సాగుతున్నది. ఇప్పటికే 12 విదేశీయానాలు చేశారు. త్వరలో చైనా, రష్యాలో పర్యటించనున్నారు. ఇటీవల చేపట్టిన ఫ్రాన్స్, జర్మనీ, కెనడా దేశాల 9 రోజుల పర్యటన విజయవంతంగా ముగించారు. పెట్టుబడులు ఆకర్షణ, వాణిజ్య విస్తరణ, జాతీయ భద్రత, పెంపుదల ప్రధానలక్ష్యాలుగా ఈ మూడు దేశాల పర్యటన సాగింది. మౌళిక సదుపాయాలు, అభివృద్ధి, వాణిజ్య విస్తరణ, రక్షణ, పౌర అణుసహకారం తదితర అంశాలలో పరస్పర సహకారం కోసం మోదీ ఫ్రాన్స్‌లోని పారిశ్రామిక వేత్తలతో ప్రభుత్వాది నేతలతో చర్చించి 17 ఒప్పందాలు చేసుకోవడం మోదీ పట్టుదలకు నిదర్శనం. మొదటి నుంచి ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల సహకారంతో నగరాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న మోదీ స్మార్ట్ సిటీల నిర్మాణంలో ఫ్రాన్స్ సహకారాన్ని కోరుతున్నారు. పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను వేగిరం చేసేందుకు అతివేగ రైల్వే నిర్మాణానికి టాటాతో కలసి ఎయిర్ బస్ కంపెనీతో ఒప్పందాలు కుదిరాయి. పౌర అణువిద్యుత్ ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని జైదాపూర్‌లో నిర్మించతలపెట్టిన అణు విద్యుత్ కేంద్ర నిర్మాణం కోసం ఏదైనా కంపెనీతో ఒప్పందం కుదిరింది. అలాగే జర్మనీతో కూడా పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్ పెట్టుబడుల అవకాశాలను విదేశాలలో విహరించడంలో మోదీ పూర్తి విజయం సాధించారని పరిశీలకులు భావిస్తున్నారు. మోదీకి కుడిభుజంగా ఉన్న ఇద్దరు, ముగ్గురు

నాయకులలో మన రాష్ట్రానికి చెందిన ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉండడం గర్వించదగ్గ విషయం. పట్టణాభివృద్ధిశాఖా మంత్రిగా లోటుబడ్జెట్‌లో ఉన్న అవశేష ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుండి హితోధికంగా నిధులు తేవడం వెంకయ్యగారి కర్తవ్యం. ఆంధ్రప్రదేశ్‌లో ఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తాం అని మోదీ ఎన్నికలకు ముందు ప్రకటించిన విషయం మరువరాదు. అలాగే విశాఖపట్టణాన్ని స్మార్ట్ సిటిగా మార్చడానికి మోదీ సహకరిస్తారని ఆంధ్రులు ఎంతో ఆశగా ఉన్నారు. వేలాది కోట్ల వ్యయంతో నిర్మాణం కాబోతున్న మన రాజధాని అమరావతికి అన్నీవిధాలుగా తోడ్పాటునందిం చడం మోదీ చేతులలో ఉన్నది. 24 గంటల నిరంతర విద్యుత్‌సరఫరా క్రింద ఆంధ్రప్రదేశ్‌ని ఎంపికచేసిన ప్రధానిని ఆంధ్రులందరూ అభినందించాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మోదీతో గల స్నేహం ఆంధ్రప్రదేశ్‌కు అన్నివిధాల తోడ్పడుతుందని ఆశిద్దాం.

*****

# రాజకీయాలలో 'రత్నం' పురంధరేశ్వరి



*గతలంలో ఎన్టీఆర్ తనయగా, ఇప్పుడు మంత్రిగా మాత్రమే పురంధరేశ్వరి చాలామందికి సుపరిచితం. కానీ నవరత్నాల నాణ్యత నిగ్గు తేల్చే జెమ్మాలజిస్టుగా ఆమె కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఆమె రాజకీయాల్లోకి రాకముందు జెమ్మాలజీ (రత్న శాస్త్రం) పూర్తిచేసి స్వయంగా ఈ శాస్త్రం బోధించే ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించారు. అటు రత్న శోధన రంగమైనా.. ఇటు రాజకీయ రంగమైనా వందశాతం న్యాయం చేయుటవే తన లక్ష్యమని ఆమె పేర్కొంటున్నారు.*

**రత్నశాస్త్రంపై ఆసక్తి :**

మా నాన్న ఎన్టీఆరే కారణం. ఆయనకు కూడా ఈ రంగంపై చాలా ఆసక్తి. ఆయన స్ఫూర్తితోనే ముంబైలోని ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందాను. ఓసారి మా స్నేహితుడి వద్దకు ఓ వ్యక్తి వచ్చి కనకపుష్యరాగం (ఎల్లో స్టోన్) ఇచ్చి ఉంగరంలో బిగించమన్నారు. అది నకిలీ రత్నం అని చెప్పడంతో దానికాయన... ఆ విషయం నాకు తెలుసుకానీ నా వద్ద ఉంగరం తీసుకునే వ్యక్తికి తెలియదు కదా' అన్నారు. ఇలా నకిలీ రాళ్ళను రత్నాలుగా చూపుతున్న సంఘటనలు కూడా నన్ను ప్రభావితం చేశాయి.

**సాధించిన ప్రగతి ...**

నకిలీల విషయంలో ప్రజల్లో చైతన్యం రావాలి. ఇదే ఉద్దేశ్యంతో 1997లో రాజేష్‌జైన్, వీణాజైన్ అనే ఇద్దరితో కలసి గన్‌ఫౌండ్రీలో 'హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయెలరీ'ని స్థాపించాను. ఇక్కడ విద్యార్థులకు జ.ఎమ్మాలజీలో శిక్షణ ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం మూడు బ్యాచులు చొప్పున శిక్షణ కొనసాగుతోంది. రత్నాలు, డైమండ్స్, జ్యుయెలరీ డిజైనింగ్, జెమ్స్ కటింగ్ అంశాలలో శిక్షణ కొనసాగుతోంది. ఇలా శిక్షకుల సంఖ్య పెరిగే కొద్ది నకిలీల బెడద తగ్గుతుందనడంలో సందేహం లేదు. సింథటిక్ స్టోన్స్‌నే రత్నాలుగా భ్రమింపచేస్తున్నారు. వీటిని నిపుణులు కూడా కొన్నిమార్లు తెలుసుకోలేకపోతున్నారు. అందుకే అధునాతన యంత్రాలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. వాటా ద్వారా సులభంగా పసిగట్టవచ్చు. మా సంస్థలో శిక్షణ పొందిన పలువును జెమ్మాలజిస్టులుగా స్థిరపడి ఉపాధి పొందుతున్నారు. తాము ఇందులో నిపుణులమని పేర్కొంటూ కొందరు వ్యక్తులు మోసగిస్తుండడం ఖండించాల్సిన విషయం.

# తెలుగు మహిళాలోకంలో 'మణిపూస' శ్రీమతి పురంధ్రీశ్వరి



"ఏప్రియల్ 22వ తేది మేడమ్ గారి బర్త్‌డే. ఆ సందర్భంగా ప్రత్యేక సంచిక తెస్తున్నాం. మీరేదైనా స్పెషల్ ఆర్టికల్ ఇవ్వండి" అని గుండ్లకమ్మ పత్రిక సంపాదకులు, మిత్రులు శ్రీ కొండలరావు గారు ఫోన్ చేశారు. ఏదో అలవోకగా 'సరే' అన్నాను. కానీ ఆ తరువాత ఆలోచిస్తే నేను ఏం రాయగలనో నాకు స్ఫురించలేదు. నేను వందల కొద్దీ కథలు, నవలలు, రాజకీయ వ్యాసాలను రాశాను. నా కలంలో సిరా ఎప్పుడూ వరదలా ఉరకలెత్తుతుంది. సబ్జెక్టు గురించి ఒకసారి నిర్ణయించుకున్న తరువాత మళ్ళీ మళ్ళీ ఆలోచించుకునే అవసరం రాదు. కానీ మేడమ్ గురించి ఏం రాయాలి? ఆలోచన సాగలేదు. నా కలం ఎందుకు మొండికేసిందో నాకు అర్థం కాలేదు. నేను కవినైతే ఏ పద్య పంచరత్నాలో, నవరత్నాలనో కుమ్మరించి ఉండేవాడిని. ఉపమాలంకారాలకు తావుంటుంది. కాబట్టి వ్యక్తులను సూర్యచంద్రులతో, లక్ష్మీ సరస్వతులతో పోలుస్తూ రంజింపచేస్తూ రాయచ్చు. కానీ వచనంలో అలాంటిది కొంచెం ఇబ్బంది కలిగిస్తాయి. మనం ఎవరి గురించి రాస్తున్నామో వారికి అతి పొగడ్తలు రుచించకపోవచ్చు. ప్రత్యేక సంచికలకు రాయడంలో ఇటువంటి సంకటాలుంటాయి.

సాధారణంగా ఒక వ్యక్తి – అందునా రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘీకంగా ఉన్నతస్థానంలో ఉన్నవారి గురించి రాసేటప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు? ఏం చదివారు? ఎవరిని వివాహం చేసుకున్నారు? పిల్లలెంతమంది? ఇలాంటి విషయాలే చర్విత చర్వణంగా వస్తుంటాయి. ఇలా పాడిన పాటే పాడటంలో ఫలితం ఏముంటుంది? కొత్తగా పాఠకులకు మనం అందించే సమాచారం ఏముంటుంది? అనే నేను ఆలోచిస్తాను. ఈ పాయింటును ఇంతకు ముందు ఎవరూ స్పృశించలేదు అని చదువరులు భావించినప్పుడే వ్యాసరచయిత అక్షరార్చనకు సాఫల్యత కలుగుతుంది. ఈ వ్యాసాన్ని ఆ ధృక్కోణం నుంచే పాఠకులు చదువుతారని ఆశిస్తున్నాను.

**ఎన్టీయార్ భావుకత :**

దివంగత ఎన్టీరామారావు మహానటుడు అని చెబితే అందులో వింత ఏముంది? అది అందరూ ఏనాడో అంగీకరించి ఆయనను విశ్వవిఖ్యాత నట సార్వభౌముడని కీర్తించిన పరమసత్యం. ఎన్టీయార్‌ను పోలిన, సాటి రాగల మేటి నటులు తెలుగు సినిమా రంగంలో భారత సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. అయితే ఎన్టీయార్ పోషించినన్ని పాత్రలు ప్రపంచంలో ఏ సినిమా నటుడూ పోషించి మెప్పించలేదు. ఆయన

పోషించిన పాత్రలను తిరిగి పోషించి మెప్పించిన వారు మాత్రం లేనేలేరు.

ఎన్టీయార్‌కు ఏడుగురు కొడుకులు, నలుగురు కూతుళ్ళు, కుమారులందరికీ కేశవనామం చివరలో వచ్చేట్లు పేర్లు పెట్టారు. కుమార్తెలందరికీ శివనామం చివరలో వచ్చేట్లు పేరు పెట్టారు. అబ్బాయిల పేర్లకు చివర 'కృష్ణ' శబ్దం. అమ్మాయిల పేర్లకు చివర 'ఈశ్వరి' శబ్దం వస్తుంది. అయితే ఇందులో కూడా విచిత్రం కనిపించకపోవచ్చు. మిగిలిన ఆడపిల్లల పేర్లైన భువనేశ్వరి, లోకేశ్వరి, ఉమామహేశ్వరి పేర్ల కొన్ని వేలమందికి ఉంటాయి. కానీ ... ఐదు కోట్ల మంది తెలుగు మహిళల్లో ఏ ఒక్క మహిళకైనా 'పురంధ్రీశ్వరి' అన్న నామధేయం ఉన్నదా? ఎంత విచిత్రం! ఎక్కడా ఎవరికీ లేని నామధేయం కాబట్టే పత్రికలు కూడా ఈమె పేరును రకరకాలుగా రాస్తున్నాయి. కొంతమంది 'పురందరేశ్వరి' అని రాస్తున్నారు మరికొంతమంది 'పురందేశ్వరి' అని రాస్తున్నారు. మరికొందరు 'పురంధ్రీశ్వరి' అని రాస్తున్నారు. వీటిలో 'పురంద' అనే పదానికి అర్థం లేదు. "పురందరేశ్వరి' అన్న పదానికి కూడా సరైన అర్థం అన్వయం కావడం లేదు. 'పురందర' అంటే ఆకాశగంగ. గంగ వేరు. ఈశ్వరి వేరు. ఇక 'పురంధ్రీశ్వరి' అన్న పదం తీసుకుంటే 'పురంధ్రి' అనగా పెద్దకుటుంబం కలిగిన స్త్రీని పురంధ్రి అంటారు. సమాజంలోని ప్రతి ఒక్కరినీ తనవారుగా భావించే విశాల హృదయం కలిగిన స్త్రీని 'పురంధ్రి' అనవచ్చు. పార్వతీదేవి సృష్టిలోని ప్రనతి ఒక్క ప్రాణిని తన బిడ్డలుగా భావిస్తుందట. ఆ కోణంలోంచి చూస్తే – ప్రతి వారినీ తన వారిగా భావించి ఆదరించే మనస్తత్వం తన కుమార్తెకు ఉండాలని భావించి ఎన్టీయార్ ఆమెకు ఆ పేరు పెట్టాడేమోననిపిస్తోంది.

**ఆమె- ఒక అపురూప మహిళ!**

ఎన్టీఆర్ వంటి కారణజన్ముడి కడుపున పుట్టి, మద్రాసులో పెరిగి – ఒక డాక్టరుకు ఇల్లాలై – రాజకీయాలకు సుదూరంగా గృహస్తు జీవితం గడుపుతున్న పురంధేశ్వరి ఏకంగా పార్లమెంటుకు ఎన్నికై, రాజకీయ ఉద్దండులనడుమ రత్నంలా మెరిసిపోతుందని ఎవరైనా ఊహించారా? నలభై అయిదు సంవత్సరాల పాటు ఏనాడూ ప్రజల్లోకి రాకపోయినా కన్నతండ్రి ముఖ్యమంత్రిగా ఎదురులేని మనిషిగా, ఆంధ్రరాష్ట్రానికి శ్రీ కృష్ణదేవరాయల్లా అప్రతిహతంగా మధ్యంతన మార్తాండుడిలా, త్రివిక్రయముడిలా వెలిగిపోతున్న దశలో – ఏనాడూ సచివాలయానికి వచ్చిన దాఖలా లేదు. తండ్రో, సోదరులో రాష్ట్రాధినేతలైనప్పుడు వారి కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని రాహు కేతువుల్లా కబళిస్తున్న నేటి ప్రజా స్వామ్యంలో ఎన్టీఆర్ సంతానం రాజకీయానికి శతయోజనాల దూరంలో ఉండడం ఆశ్చర్యపడాల్సిన అంశమే. పురంధేశ్వరి తల్చుకుంటే ఎన్టీయార్‌ను వెన్నంటి అధికారం చెలాయించగలిగేదే. పైగా ఎన్టీయార్‌కు పురందేశ్వరి అంటే అమితమైన వాత్సల్యం అంటారు. కానీ ఆమె మాత్రం భర్త చాటు భార్యగానే మసిలింది. ఎన్టీఆర్‌కున్న పదకొండు మంది సంతానంలో ఎన్టీయార్ పోలికలతో మనకు కనిపించేది అబ్బాయిలలో హరికృష్ణ, ఆడపిల్లల్లో పురందేశ్వరి, ఎన్టీఆర్ రాజసం, తేజస్సు, ఓజస్సు, గాంభీర్యం, హావభావాలు, వాచికం, గమనంపుణికి పుచ్చుకున్నారు పురంధేశ్వరి.



సైన్సు చదివిన
వారంతా సైంటిస్టులు కాలేరు.
వైద్యశాస్త్రం చదివినవారంతా
వైద్యులుగా రాణించలేరు.
క్రికెట్ బ్యాట్ పట్టుకున్న
వారంతా సచిన్ టెండుల్కర్లు
కాలేరు. సినిమా
హీరోలందరూ ఎన్టీ
రామారావులు కాలేరు.
చిత్రకారులంతా రవివర్మలు
కాలేరు. కానీ.. రత్నశాస్త్రం
చదివిన దగ్గుబాటి పురందేశ్వరి
మాత్రం మేలిమిజాతి రత్నం
అనడంలో అతిశయోక్తి లేదు.



# రత్నానిది కాదు దురదృష్టం, రత్నాన్ని జారవిడుచున్న వారిదే గొప్ప దురదృష్టం!

1959వ సం॥ ఏప్రియల్ నెల 22వ తేదీన నందమూరి బసవతారకమ్మ, తారకరామారావుల దాంపత్యసాగరాన ప్రభవించిన సూర్యబింబం పురంధ్రీశ్వరి. 1979వ సం॥ మే నెల 9వ తేదీన దగ్గుబాటి రమాదేవి, చెంచురామయ్యల ముద్దుబిడ్డ వేంకటేశ్వరరావుతో పాణిగ్రహం చేసి, వారి ప్రోత్సాహంతో 14.03.2004న రాజకీయ రంగప్రవేశం చేసి, ప్రేమ, అంకితభావాలతో ప్రజలకు సేవలందిస్తూ భారత రాజకీయ పుటాకాశంలో స్వయం ప్రకాశంతో ప్రాణులక జీవశక్తినందిస్తున్న భాస్కరునిలా దశాబ్దకాలంగా భాసిస్తున్నారు డా॥ శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరి.

**ఉత్తమ పార్లమెంటేరియన్ :**

బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యురాలిగా పార్లమెంట్లో అడుగుపెట్టగానే ప్రజాసమస్యలపై ప్రశ్నించేందుకు అనుమతి కోరారు. అప్పుడామె కొత్త ముఖమైనా, రామారావు గారమ్మాయన్న గౌరవంతో అవకాశాన్నిచ్చారు సీనియర్లు. తను స్వయంగా రూపొందించుకున్న ప్రశ్నలను ప్రశ్నోత్తరాల సమయంలో సంధించుటేగాక, సంతృప్తికరమైన జవాబు వచ్చేదాక మంత్రులను నిలదీసేవారు – అంతేకాదు ఏమాత్రం అవకాశం లభించినా పలు అంశాలపై ఆంగ్ల పదజాలంతో, పరిశోధనాత్మకంగా, ఆలోచనాత్మకంగా, ఆసక్తిదాయకంగా ప్రసంగించేవారు. అలా ప్రసంగించి పలువురు జాతీయ

ప్రముఖులచే ప్రశంసింపబడిన కొన్ని అంశాలివి (1) వ్యవసాయం (2) సైన్సు - సాంకేతికత (3) ఆరోగ్యం (4)మాతాశిశు సంరక్షణ (5) సహజవిపత్తులు (6) చేతివృత్తులు (7) చేనేత కార్మికులు (8) స్త్రీ శిశు భ్రూణహత్యలు (9) పలు స్త్రీ సమస్యలు (10) బయోటెక్నాలజీ (11) ఆక్వాకల్చర్ వంటి పలు అంశాలను వాటి సమస్యల మూలాలను, తగిన పరిష్కారాలను తెలుపుతూ తన ప్రసంగాల ద్వారా అతిరథ, మహారథులైన పార్లమెంటేరియన్లను సైతం అబ్బురపరిచేవారు పురంద్రీశ్వరి. ప్రసంగాలకే పరిమితం కాలేదామె, లింగనిర్ధారణ పరీక్షల దుర్వినియోగం ద్వారా పెరుగుతున్న భ్రూణహత్యల గూర్చి వివరించి సదరు శాఖామంత్రుల నాలోచింపచేయుటేగాక, 'లింగనిర్ధారణ పరీక్షలు' 'గృహహింస'ల నిరోధానికై స్వయంగా ప్రైవేటు బిల్లు ముసాయిదాను రూపొందించి సభలో ప్రవేశపెట్టి వాటిని చట్టాలుగా రూపొందింప చేయడంలో ఒక పార్లమెంటేరియన్‌గా తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు శ్రీమతి పురంద్రీశ్వరి. ప్రసంసనీయమైన తన కృషికి గుర్తింపుగా, 2004-08 సం॥లో 'ఉత్తమ పార్లమెంటేరియన్' అవార్డుకు ఎంపికయ్యారామె.



**పదవులు, విజయాల పరంపర :**

"శ్రమించే ప్రతిభాశాలికి ఒక విజయం, మరో విజయానికి, ఒక పదవి మరో పదవికీ సోపానాలౌతాయి" అని నెపోలియన్ అన్నట్లే అయాచితంగానే మరికొన్ని పదవులు వరించాయి పురంద్రీశ్వరిని. అవి (1) ఆహార వినియోగ వ్యవహారాలు (2) ప్రజా పంపిణీ (3) సిబ్బంది (4) ప్రజా సమస్యలు (5) న్యాయశాఖాది పలు శాఖల కమిటీలలో సభ్యురాలిగా నియమించబడ్డారామె. ఐతే అందులో ఏఒక్క శాఖా సమావేశానికీ గైర్హాజరు కాకపోవడమే గాక, ఆయా కమిటీల చర్చలలో పాల్గొని కమిటీ నిర్ణాయాలను ప్రభావితంచేయగలిగేలా తగు సలహాలు, సూచనలందిస్తూ తన ప్రతిభను ప్రదర్శించు కోగలిగారామె. అలా పలు అంశాలపట్ల పార్లమెంటరీ కార్యకలాపాల పట్ల, పురంద్రీశ్వరికి గల శ్రద్ధాసక్తులను గమనించిన నాటి స్పీకర్ శ్రీ సోమనాధ చటర్జీ పలు అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనుటకై విదేశాల కెళ్ళే అవకాశాన్ని గూడ కల్పించారామెకు. సదరు అవకాశాన్ని గూడ మిక్కిలి సద్వినియోగపరచుకున్నారామె. ఒక 'యం.పి' గ అంతర్జాతీయ వేదికలపై ఆమె సాధించిన విజయాలలో అధినేతలను సైతం ముగ్ధుల్ని చేసిన విజయమిది - అత్యవసరంగా తక్షణమే పరిష్కరించుకోవలసియున్న ప్రపంచ సమస్యలపై చర్చించుకునేందుకై జెనీవా నగరంలో ప్రతియేటా అక్టోబర్‌లో 'ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశం' జరుగుతుంది. అందులో 140 దేశాలు పాల్గొంటాయి. ఆ సమావేశానికి హాజరైన భారత లోక్‌సభ సభ్యులారుగురిలో పురంద్రీశ్వరిని ఎంపిక చేశారు. సదర సమావేశంలో సమర్థవంతంగా చర్చించి భారత విదేశాంగ శాఖ గుర్తించిన 14 సమస్యలలో 11 సమస్యలకు (80%) సదరు యూనియన్ నేత ఆమోదముద్ర వేయించగల్గిన పురంద్రీశ్వరి శ్రీమతి సోనియా, నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ల దృష్టినాకర్షించారు. తత్ఫలితంగా 29 జనవరి 2006న మన్మోహన్ కేబినేట్లో మానవ వనరుల సహాయమంత్రిగా చేర్చుకోబడ్డారు. తొలిసారి, అదీ సహాయమంత్రిగ బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఆ శాఖకు ఆమె చేసిన గణనీయమైన కృషిని గూర్చి నాటి కేబినేట్ మినిష్టరైన అర్జున్‌సింగ్ పత్రికాముఖంగా చేసిన వ్యాఖ్యయిది "మానవ వనరుల శాఖకు నేను కేబినేట్ మినిష్టర్‌ను, ఆమె సహాయమంత్రి ఐనప్పటికీ నా అనారోగ్యకారణంగా మానవ వనరుల శాఖ మొత్తం శ్రీమతి పురంద్రీశ్వరి మీదనే ఆధారపడి విజయవంతంగా నడుస్తున్నది అన్నారు. అంతకన్నా గొప్ప ప్రశంస ఏమున్నది.

**అవినీతిని సహించని అరుదైన మంత్రి :**

మానవ వనరుల శాఖలోని ఎ.ఐ.సి.టి.ఇ. (ఆలిండియా సెంటర్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) వారు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ, వనరులు, వసతులు, ఎక్విప్‌మెంట్ లేని పలు 'ఇంజనీరింగ్, ఎం.సి.ఎ, ఎం.బి.ఎ కళాశాలలకు అనుమతినిస్తున్న కారణంగా టెక్నికల్ విద్యావ్యవస్థ బాగా కుంటుబడిపోయింది. ఆ రంగంలో ప్రభుత్వం వెచ్చిస్తున్న కోట్లాది నిధులు వృధాయైపోతున్న వాస్తవాన్ని గుర్తించారు పురంద్రీశ్వరి. వారిని సమావేశపరచి మీ కారణంగా ప్రభుత్వ ధనం ఇలా వృధా కారాదని, నయానా, భయానా చెప్పి హెచ్చరించినా ఫలితం లేనందున ఎ.ఐ.సి.టి.ఇ. వారిపై ఎంక్వయిరీ పెట్టించ వలసినదిగా అర్జున్‌సింగ్‌ను ప్రధానిని మరీ మరీ కోరారు. వ్యక్తిగతంగాను వారిని కలసి,

ప్రభుత్వ ధనమిలా వృథాకావడమే గాక, టెక్నికల్ విద్యారంగంలో దేశమెంత వెనుకబడిపోతున్నదో, గణాంకాలతో సహా వివరించారు. అప్పుడు వారి ఆమోదంతో రంగంలోకి దిగిన డి.బి.ఐ.వారు ఎ.ఐ.సి.టి.ఇ. ఛైర్మన్ & ప్రధాన కార్యదర్శులను రెడ్‌హేండెడ్‌గా పట్టుకొని సస్పెండ్ చేశారు. అలా తన శాఖపై తనే ఎంక్వయిరీ పెట్టించి, అవినీతిపరుల ఆటకట్టించిన ఏకైక భారతమంత్రిగా చరిత్ర సృష్టించారామె. దటీజ్ శాఖాపరంగా జవాబు చెప్పేందుకు పూర్తిగా సంసిద్ధలై వచ్చే యువ మంత్రులలో పురంధ్రీశ్వరి అగ్రశ్రేణికి చెందినవారని సభాముఖంగా ప్రశించారు మహారాష్ట్ర మాజీ గవర్నర్ & రైతు ప్రతినిధి పి.సి.అలెగ్జాండర్ తన ప్రశ్నకేమాత్రం తడుంకోకుండా చెప్పిన సంతృప్తికరమైన జవాబుకు ముగ్ధురాలైన జయాబచ్చన్ 'ఏ ప్రొగ్రెసివ్ మినిస్టర్ శ్రీమతి పురంధ్రీశ్వరి' అంటూ హర్షాతిరేకంగా ప్రకటించారు పార్లమెంటులో. ఒక సభలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించగలిగిన పూర్ణజ్ఞాని శ్రీమతి పురంధ్రీశ్వరి యని ప్రశంసించారు. ఇలా ఇంకా పలువురి ప్రశంసలు, అభినందనలు అందుకున్న ప్రతిభాశాలి పురంధ్రీశ్వరి.

**అంతర్జాతీయంగా ఆమెకు లభించిన కీర్తిప్రతిష్టలు :**

శ్రీమతి పురంధ్రీశ్వరి (1) జెనీవాలో జరిగిన అంతర్జాతీయ పార్లమెంటరీ సదస్సు (2) మాల్దీవుల్లో జరిగిన కామన్‌వెల్త్



శ్రీమతి పురంధ్రీశ్వరి.

**ఆమెకు జాతీయ ప్రముఖుల ప్రశంసలు :**

"శ్రీమతి పురంధ్రీశ్వరి నా కేబినెట్ కొక ఎసెట్' అన్నారు మన్మోహన్‌సింగ్ – అంతటా చురుకైన పాత్ర వహిస్తున్నారు శ్రీమతి పురంధ్రీశ్వరి. షి యీజ్ వెరీగుడ్ అని మెచ్చుకున్నారు సోనియాగాంధీ. మన పార్లమెంటుకు లభించిన మంచి వక్త శ్రీమతి పురంధ్రీశ్వరి అన్నారు సోమనాథ చటర్జీ. 'తన వ్యవసాయరంగం గూర్చి పురంధ్రీశ్వరి చేసిన ప్రసంగానికి ముగ్ధుడైన వ్యవసాయ శాస్త్రవేత్త యం.పి.ఐన యం.యస్. స్వామినాథన్ యిలా అన్నారామెతో 'మీరు మానవ వనరులకు కాకుండా వ్యవసాయ మంత్రి అయ్యుంటే రైతులకు పూర్తి న్యాయం జరిగేది దేశం వ్యవసాయకంగా ఎంతోప్రగతిని సాధించి ఉండేది' అని వేదిక మీదనే ప్రశంసించారు. 'ఇస్రో' డైరెక్టర్ మరియు ఎం.పి.ఐన కస్తూరి రంగరాజన్ 'భారత భవితవ్యాన్ని దర్శించగల్గిన, పార్లమెంటరీ సమావేశం (3) మాస్కోలో జరిగిన జి8 దేశాల మంత్రుల సదస్సు (4) నేపాల్‌లో జరిగిన దక్షిణాసియా దేశాల హింసావ్యతిరేక సదస్సు (5) హాంకాంగ్‌లో జరిగిన క్లింటన్ గ్లోబల్ ఇనేషియేటివ్ సదస్సు (6)సియోల్‌లో జరిగిన అంతర్జాతీయ విద్యాసదస్సు కు అధ్యక్షురాలిగ (7) చికాగోలో ఆమెకు జరిగిన ఘనసన్మాన సదస్సు (8) అమెరికా వైట్‌హౌస్‌లో జరిగిన అంతర్జాతీయ



విద్యాసదస్సుతో సహా గత శతాబ్ధికాలంలో ఐదువందలకు పైచిలుకు జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొన్నారు.

(1) అమెరికా ప్రముఖ పత్రికలన్నీ వైట్‌హౌస్ విద్యాసదస్సులో పాల్గొన్న ఏకైక భారత మహిళగా పురంధ్రీశ్వరిని, ఆమె ప్రసంగాన్ని ప్రముఖంగా ప్రచురించుట ద్వారా పురంధ్రీశ్వరికి బహుళ ప్రాచుర్యాన్ని గౌరవ ప్రపత్తులనూ కల్పించావు. (2) గౌరవనీయులైన శ్రీమతి పురంధ్రీశ్వరి అంతర్జాతీయ విద్యాసదస్సులో పాల్గొని వీరు చేసిన ప్రయోజనాత్మక ప్రసంగానికి, మీరందించిన నిర్మాణాత్మకమైన సూచనలకు మీకు ధన్యవాదాలు. ఇందుకు మిష్టర్ బుష్ కూడా మీకు తన అభినందనలు తెలుపుతున్నారు. ఇలాగే భవిష్యత్తులోనూ ప్రపంచానికి మీ సేవలందించవలసినదిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను అంటూ శ్రీమతి లారాబుష్ పురంధ్రీశ్వరి స్వయంగా లేఖ వ్రాసారు. (3) హాంకాంగ్ లో జరిగిన ఇనేషియేటివ్ సదస్సుకు ఆరుగురు సభ్యులతో కూడిన ఫ్యానెల్లో ఈ సభ్యురాలిగా నియమిస్తూ శ్రీమతి పురంధ్రీశ్వరి మిక్కిలి సమర్దవంతమైన మీరీబాద్యతను విజయవంతంగా నిర్వహించ గలరంటూ బిల్‌క్లింటన్ ఆమెను ప్రశంసిస్తూ స్వాగతించారు. (4) లండన్లో నాటి భారత రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌తో పాటు పురంధ్రీశ్వరిని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ ఛార్లెస్, కార్నివాల్ కెమిల్లా, పార్కర్ బేల్స్ తమ రథంలో విహరింపచేసి అరుదైన గౌరవాన్ని కల్పించారు. (5) అలాగే బిల్ గేట్స్ మొదలైన అంతర్జాతీయ ప్రముఖులామె ప్రతిభను కొనియాడారు. ఇక భారత ప్రభుత్వాధినేతలు సైతం శ్రీమతి పురంధ్రీశ్వరి కోర్కెను మన్నించి పార్లమెంట్ భవనంలో ఎన్.టి.ఆర్. విగ్రహాన్ని ఆవిష్కరించారు. దేశంలో పురంధ్రీశ్వరి ప్రాముఖ్యతను చెప్పకనే చెప్పారు. కర్ణాటక, తిరుపతి విశ్వవిద్యాలయాల వారామె విశిష్టసేవలకు 'డాక్టరేట్' ఇచ్చి సత్కరించారు.

2009 ఎన్నికల్లో విశాఖపట్టణ లోక్‌సభా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి తనతోపాటు నలుగురు శాసనసభ్యుల విజయానికి మన్నేదిగా నిలిచినారామె. కానీ కేబినెట్ మినిష్టర్ గా ఆమె పేరును ప్రకటించినా గూడా కొన్ని దుష్టగ్రహాల ఆటంకమేర్పడి తిరిగి సహాయమంత్రిగానే తీసుకున్నారామెను. ఐనా సరే అంకితభావంతో తన కర్తవ్యాన్ని దిగ్విజయంగానే నెరవేర్చారు. విశాఖకూ అనన్య సామాన్యాలైన పలు విశిష్ట సేవలందజేశారు. వాటిన్నంటిని వివరించాలంటే కనీసం ఇంకో గంట సమయం పడుతుంది అంటూ ముగించాడా లెక్చరర్.

ఇంతకూ ఎవరా లెక్చరర్ ఏమా కథ? అంటే ఒకసారి 'వర్తమాన రాజకీయ కాలుష్యము పరిష్కారము అనే అంశంమీద చర్చజరగనున్న ఒక సమావేశానికి ఎందుకో ఒక గంట ముందుగానే వెళ్ళి కూర్చున్నాను. అప్పటికే దాదాపు ఇంకో పాతిక మంది దాకా వచ్చియున్నారు. సమావేశానికింకా గంట టైముంది గనుక ఎవరో ఒకాయన అక్కడున్నవారందర్నీ ఉద్దేశించి ఇలా అన్నాడు. మీకు తెలిసిన కాలుష్యరహిత వైరిన, నిర్మల ప్రజానాయకుని గూర్చి చెప్పండి. సమయం వృధా కాకుండా కొన్ని విషయాలైనా తెలుసుకొన్నట్లే మంచిది కదా అని ప్రశ్నించాడు. అందుకు స్పందించిన ఒక సీనియర్ లెక్చరర్ పురంధ్రీశ్వరిని గూర్చిచెప్పిన వివరాలే ఇవి – అవన్నీ విన్న ఒక రిటైర్డ్ మహిళా టీచర్ గుండెమీద నీటి మీద అరచేత్తో స్పృశించి ఆశ్చర్యపోతూ అమ్మో నిజంగా పురంధ్రీశ్వరి ఇన్ని ఘనకార్యాలు చేశారా.. ప్చ్... అందుకే పాపమామెకు దిష్టి దెబ్బతగిలి ఉంటుందన్నారామె. దిష్టి దెబ్బ కాదు మేడమ్, అసూయదెబ్బ తగిలిది. ఎన్నో దశాబ్దాలుగా కాంగ్రెస్ నంటిపెట్టుకొనియున్నా ఊరూ, పేరూ లేకుండా పడి ఉన్నాళ్ళకు అతిస్వల్పకాలంలోనే అంతర్జాతీయ స్థాయికెదిగిన పురంధ్రీశ్వరిని చూస్తుంటే వాళ్ళకు కడుపు మండిపోతుంది పాపం ఏంచేస్తారు. అలాంటి ఆంధ్రానాయకులు కొందరు దిగ్విజయసింగ్, జైరాం రమేష్ లాంటి వాళ్ళ దగ్గర తమ కడుపు మంటను వెళ్ళబోసుకుంటే, వాళ్ళు వెళ్ళి, సోనియాగాంధీ, రాహుల్ గాంధీల వద్ద తమ అక్కసు వెళ్ళగక్కారు. ఎ.కె. ఆంటోనీ, మన్మోహన్‌సింగ్, పురంధ్రీశ్వరి వంటి నిస్వార్థపరులు, పార్టీపట్ల ప్రజల పట్ల అంకిత ప్రేమ, గౌరవభావాలలో సేవలందిస్తున్న వారి వల్ల కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న నైతిక బలం, నిర్మాణాత్మక బలం ఎంత విలువైనదో గ్రహించలేని సోనియా రాహుల్ గాంధీలు, భజనపరుల మాటలు విని, పురంధ్రీశ్వరి పట్ల తూస్టీభావం వహించారు. రాష్ట్ర విభజన వద్దనిచెప్పినా, కనీసం విభజానంతరం ఆంధ్రాకు జరిగిన అన్యాయాన్ని కొంతైనా పూడ్చవలసిందిగాను, పురంధ్రీశ్వరి సోనియా,

రాహుల్ గాంధీలతో పెట్టుకున్న మొర అరణ్యరోదనమే అయ్యింది. కనీసం ఆమె ఆంధ్రకోసం చేసిన ఒక్కటంటే ఒక్క విజ్ఞప్తిని గూడ పట్టించుకోనందుకు బాగా మనస్తాపం చెందిన పురంధ్రీశ్వరి మౌనంగానే వారికి సలాం కొట్టి బయటకొచ్చేశారు.

అనంతరం జాతీయ పార్టీ ఐనందున బి.జె.పి.లో చేరితేనన్నా రాష్ట్రానికి కొంతైనా మేలుచేసి తద్వారా ప్రజల రుణం తీర్చుకోవచ్చునని బి.జె.పి.లో చేరింది. దగ్గుబాటి దంపతుల్ని టి.డి.పి.లోకి తోడ్కొని రావాలన్న తపనతో కొందరు టిడిపి నేతలు చేసిన ప్రయత్నం నాయుడు గారు ససేమిరా అనడంతో విఫలమైంది. ఇక కాంగ్రెస్‌లో ఓ వెలుగు వెలిగి వచ్చిన ఆమెను బి.జె.పి.లో గూడ వెలగనిస్తే ఎలా అన్న దురాలోచనలో రాహువు, కేతువుల వంటి దుష్ట గ్రహాలు అడ్డుకొని పురంధ్రీశ్వరికి గ్రహణం పట్టించి తెగ సంబరపడిపోతున్నారు. కానీ సూర్యగ్రహణం వలన కీడు భూమాతకు ఆమె జన్మనిచ్చిన ప్రాణికోటికే గాని, సూర్యునకు కానేకాదన్న వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారు. అలాగే పురంధ్రీశ్వరి గ్రహనం వల్ల నష్టం భారతదేశానికి భారతీయులకే గాని పురంధ్రీశ్వరికి కానేకాదన్న వాస్తవాన్ని గూడ వారు గ్రహించలేకపోయారు. అలాగే సోనియా, రాహుల్ గాంధీలు సైతం భజనపరుల మాటలు విని రత్నం వంటి పురంధ్రీశ్వరిని పొమ్మనకుండా పొగబెట్టి ఆమెకు దురదృష్టాన్ని కల్గించామని ఆనందిస్తున్నారు. కానీ దురదృష్టం రత్నానికి కాదు, రత్నాన్ని జారవిడుచుకున్న తమదే గొప్ప దురదృష్టమని వారు తెలుసుకునే రోజు వచ్చితీరుతుంది. ఎవ్వరెలా పోతే మాకేంగాని భావిభారత ఆశాజ్యోతి పురంధ్రీశ్వరి వంటి స్వచ్ఛమైన ప్రజానాయకురాలి విలువను, ఔన్నత్యాన్ని, సేవాతత్పరతను గుర్తించి, ముఖ్యంగా స్వచ్ఛ భారతాన్ని నిర్మిస్తానని ఎలిగెత్తి చాటుతున్న 'నరేంద్ర మోదీ' ఆసేతు హిమాచల పర్యంతం బిజెపి పార్టీని విస్తరింపచేస్తానని అంటున్న 'అమిత్‌షా' మెజారిటీ ప్రజానీకం భావిస్తున్నట్లు చిత్తశుద్ధికలవారు, గొప్ప తెలివితేటలు కలవారు అన్నమాట నిజమైతే –

మనసా, వాచా, కర్మణా నిర్మల ప్రజాసేవకురాలైన డా॥ శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరి సేవలను స్వచ్ఛభారతావనికి, భారత ప్రజలకు అందజేస్తారని, అందుకు నరేంద్రమోదీ, అమిత్‌షాలే సర్వసమర్థులనీ ఆంధ్రప్రజానేకమే కాదు, ఆసేతు హిమాచల పర్యంతం భారతీయులంతా ఆశిస్తున్నారు. ఆ శుభతరుణంకోసం ఆశగా ఎదురుచూస్తున్నారు అంటూ అక్కడున్న వాళ్ళందరి కరతాళధ్వనుల మధ్య బిగ్గరగా తథాస్తు! శ్రీమతి పురంధ్రీశ్వరికి, భరతమాతకు భారతీయులందరికీ శుభమస్తు!! అని బిగ్గరగా చెప్పి ముగించారు సదరు లెక్చరర్. కావునసోదరీ పురంధ్రీశ్వరీ అందరిమాటలు మీ చెవినపడకపోవచ్చుగానీ, ఇలా సందర్భమొచ్చినప్పుడల్లా ప్రజలు మీ గురించి, మీ వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్న మాట నూటికి నూరుపాళ్ళు నిజం! ప్రజల నోట మీమాట విన్న, వింటున్న నేను గూడా చెబుతున్నాను బంగారు తల్లీ! ప్రజల హృదయాలలో దగ్గుబాటి దంపతులు సదా నిలిచే ఉన్నారు. ఇది ముమ్మాటికి నిజం. మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!

❋❋❋❋❋



# ప్రకృతి శోభతో అలరారుతున్న మల్లవరం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం



గలగలమని పారుతూ శ్రీ శ్రీనివాసుని గుణగానముచేస్తూ గుండికానది సముద్రాభిముఖంగా సాగిపోతుంది. స్కంధపురాణంలో వర్ణించబడిన పరమ పావని గుండికానది తీరాన మల్లవర పర్వతాగ్రమున శ్రీవేంకటేశ్వరుడు స్థిరనివాసమును ఏర్పరచుకొని అద్భుత లీలలను ప్రదర్శిస్తున్నాడు. కొండచుట్టూ ఇసుక తలాలు పచ్చదనాన్ని నింపుకొన్న జామతోటలు, శ్రీ స్వామి వారి కీర్తిని చాటుతూ ఆకాశాన్ని తాకే సరగుచెట్లు, సూర్యోదయ, సూర్యాస్తమయ వేళల్లో సువర్ణ కాంతులతో శోభిల్లే కొండ, మద్దిపాడు మండలంలోని శ్రీ మల్లవరపు వెంకటేశ్వర దేవస్థానం ప్రకృతి శోభతో అలరారుతుంటుంది. పై మెట్లపై కూర్చున్న భక్త జనులకు ఇహలోకానికి దూరంగా ఉన్న ఆధ్యాత్మిక రంగం ప్రత్యక్షమవుతుంది.

**స్థలపురాణం :**

ఒకసారి, తిరుమలపై నెలకొన్న శ్రీ వేంకటేశుడు ఆకాశగమనం చేస్తూ లోకాన్ని అనుగ్రహంతో వీక్షిస్తూ అలసట చెందినాడు. గుండికానది తీరంలో సేదతీర్చుకోవడానికి అచట ఉన్న పర్వతాలను ఆశ్రయం ఈయమని కోరినాడు. సకల భువన భరణదక్షునికి ఆశ్రయమీయడానికి మిగిలిన కొండలు అశక్తతను వెల్లడిచేయగా మల్లవరం కొండ, స్వామికి ఆశ్రయమిచ్చింది. మల్లవర ఆద్రికి వరప్రదానం చేసి నిజతేజో అంశాన్ని ఆ కొండపై నుంచి స్వామి వెడలిపోయినాడు. ఆనాటి నుండి స్వామి భక్తులకు కొంగు బంగారమై ప్రసిద్ధికెక్కినాడు.

ఈ క్షేత్రము ప్రాచీన వైష్ణవ క్షేత్రముగా వాసికెక్కింది. అద్దంకి రెడ్డి రాజులు స్వామి వారి సేవకై మల్లారెడ్డిని నియమించి మల్లవర గ్రామమును నిర్మించినట్లు 13 శతాబ్దము శిలా శాసనములు బట్టి తెలియుచున్నది. అహోబిల పండితయము అన్న సంస్కృత వ్యాకరణమును రచించిన గాలి నరసయ్య గారు శ్రీ శ్రీనివాసుని సేవించి శ్రీవారి సన్నిదానంలో రచనలు కొనసాగించినట్లు చారిత్రాత్మక ఆధారము లున్నవి. 17వ శాతాబ్దమునకు చెందిన కందుకూరి కవి శ్రీ మల్లవరపు వెంకటేశ్వరుని పై శ్రీ కందుకూరి జనార్ధన స్వామి పై చూర్ణికలు రచించినాడు.



19వ శతాబ్ది వరకు కొండ ప్రక్కన చినమల్లవరమను పేరుతో వైష్ణవ అగ్రహారము ఉండెడిది. శ్రీ వైష్ణవులు వేదఘోషతో, వీణావాద్యములతో శ్రీ రామానుజ భక్తి ప్రబంధములతో శ్రీ నారాయణ హోమములతో స్వామి వారిని నిత్య అర్చనములు జరిపెడివారు. కాలక్రమమున జీవనము గడవక వైష్ణవ కుటుంబములలో కొన్ని తెలంగాణమునకు మరికొందరు తిరుమలకు చేరినారు. తిరుమలలో నేడు పేరెన్నికగన్న విద్యాంసులైన నరసింహాచార్యులు, సుదర్శనా చార్యులు మున్నగువారు మల్లవరమునకు చెందినవారే. నాటి వైష్ణవ మాన్యములు నేడు అన్యాక్రాంతములైనవి.

వైష్ణవ పీఠాధిపతులైన శ్రీ పాలపర్తి సీతారామయ్య గారు ఈ క్షేత్రములో తపస్సు గావించి క్షేత్రపాలకుడైన ఆదిశేషుడు సాక్షాత్కరము పొందిరి. అనేక శతాబ్దముల నుండి ఒక దివ్యసర్పము పలుమార్లు ఇచ్చట భక్తులకు గోచరించుచున్నది. శ్రీ కొంగలయ్యగారు అను వైష్ణవ భక్తుడు నిత్యము గుండికానదిలో పద్మాసనాశీనుడై తపశ్చర్య గావించాడు. ఆ మహనీయుని చుట్టును కొంగలు బారులు తీరి స్థిరముగా ప్రదక్షిణములు గావించుటచే ఆ తపస్విని కొంగలయ్యంగారు అని ప్రజలు నామమిడిరి. కుర్తాళం పీఠ వ్యవస్థాపకులు శ్రీ మౌనస్వామి మల్లవర శ్రీనివాసుని దర్శించి తన్మయులైరి.

వర్తమానములో శ్రీశ్రీశ్రీ శివచిదానంద భారతీస్వాముల వారు ప్రేమానందస్వామి, శ్రీ బ్రహ్మానందస్వామి, విఠల్ స్వామి మున్నగు మహనీయులు మల్లవరమును దర్శించినారు. శ్రీ ప్రేమానందుల వారికి సహస్ర ఫణములతో ఆదిశేషుడు దర్శనమిచ్చినట్లు అనుభవము కలిగినది. రాబోవు ఐదారు సంవత్సరములో ఈ క్షేత్రము ప్రాచీన వైభవమును గడించగలదనియు శ్రీ శ్రీనివాసుడు యోగనిద్ర నుండి మేలుకొనినాడని మహాత్ముల భవిష్యత్ వాణిని తెలియబరచినారు.

శ్రీ నారాయణ తీర్థులవారి తరంగములు బ్రహోత్సవములలో గానము చేయుట ఇచటి ప్రత్యేకత. శ్రీ ధేనువకొండ చిన్నయ్య, వెంకయ్య, సుబ్బారావు, శ్రీ కొత్తపల్లి బలరామయ్య, శ్రీ రామాయం సీతాపతి, వాలిసుగ్రీవులని పేరొందిన వెంకటసుబ్బయ్య రమణదాసులు, శ్రీ బొమ్మరాజు సీతారామదాసు, వారి పుత్రులు, రాచపూడి సోదరులు, గాలివారు, శ్రీమైనంపాటి వారు మున్నగు సంగీత సాహిత్య మూర్తులు ఇచట తరంగ గానము చేసినారు. ఈ సంప్రదాయము నేటికిని కొనసాగుచున్నది.

**ఆలయ వేళలు - అర్చనలు :**

దేవస్థానమును ప్రతిరోజూ ఉదయం 8:30 ని.ల నుండి గం.11:30 ని. వరకు తిరిగి మధ్యాహ్నం గం.3:30 ని.ల నుండి రాత్రి 7 గంటల వరకు తెరచి ఉంచుతారు. ఉదయం 8 గంటలకు ప్రతిరోజూ నిత్యార్చన, నివేదన జరుగుతుంది. ప్రతి పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశికి అఖండ రామనామం, 24 గంటల భజన, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ప్రతి ఏటా సంక్రాంతి, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ ఏడాది వైశాఖమాసం ఏకాదశి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యత వైభవంగా జరుగనున్నాయి. 29.04.2015న అంకురారోహణ, 30న ధ్వజారోహణం, శేషవాహనం, 1న

హంసవాహనం, 2న సింహవాహనం, 3న హనుమత్ వాహనం, 4న ఉత్సవమూర్తులకు విశేష స్థపన, మోహినీ ఉత్సవం, గరుడసేవ, 5న గజోత్సవం, సాంస్కృతిక కార్యక్రమములు, 6న ఉదయం 10 గంటలకు స్వామి వారి కళ్యాణమహోత్సవం, అన్నదానం జరుగును. సాయంత్రం 4 గంటలకు తెప్పోత్సవం రాత్రికి రథోత్సవం జరుగను. 7న అశ్వవాహనం, 8న పూర్ణాహుతి, ధ్వజ అవరోహణ, 9న చక్రతీర్థం, ఏకాంతసేవ జరుగును.

ఆలయ ప్రాంగణంలో వినాయకుని గుడి, ఆంజనేయస్వామి వారి గుడి కలవు. రానున్న రోజుల్లో మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా విరాజిల్లనున్నది. ఈ ఆలయమునకు



ప్రధాన అర్చకులుగా నారాయణం వెంకటాచార్యులు, అర్చకులుగా రాజశేఖరాచార్యులు, కార్యనిర్వహణాధికారి నాగయ్య వ్యవహరించుచున్నారు.



# నిరాడంబరతే పురంధరేశ్వరికి 'వజ్రాభరణం'

*నిరాడంబరతే ఆమెకు వజ్రాభరణం. సాధారణ జీవనంలో ఆమె సర్వసుఖాలు. విశ్వవిఖ్యాతి గాంచిన డాక్టర్ నందమూరి తారక రామారావు కుమార్తె పురంధరేశ్వరికి దర్పం అంటే గిట్టదు. ఎన్టీఆర్ కుమార్తెగా, డాక్టర్ వెంకటేశ్వరరావు భార్యగా ప్రత్యేక కుటుంబానికి చెందిన వ్యక్తిననే భావన ఆమె తలంపులోనే ఉండదు. పాలక కుటుంబానికి చెందిన ప్రముఖ మహిళగా ఏనాడూ వ్యవహరించి ఎరుగదు. ఆమె నిరాడంబరతను ప్రతిబింబించేందుకు ఇదో చక్కని ఉదాహరణ. తన తండ్రి ఎన్టీయార్ ముఖ్యమంత్రిగా, భర్త డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాష్ట్రమంత్రిగా పదవులలో ఉండగా జరిగిందీ సంఘటన. తన కుమార్తె నివేదితకు బాగా జ్వరం వచ్చింది. పురంధరేశ్వరి నివేదితను తీసుకొని డాక్టర్ కృష్ణారావు వద్దకు వైద్య పరీక్షల కోసం వెళ్ళింది. అందరితోపాటు క్యూలో వేచి ఉంది. అప్పటికే గంటకు పైగా క్యూలో ఉన్న సమయంలో డాక్టర్ కృష్ణారావు వెలుపలికి వచ్చారు. హడావుడిగా వెలుపలికి వచ్చి తిరిగి లోనికి వెళుతూ క్యూలో వేచి ఉన్న పురంధరేశ్వరిని గమనించి ఆమె వద్దకు వచ్చారు. అమ్మా... నీవు ఎన్టీయార్ గారి అమ్మాయివి కదా? అని ప్రశ్నించారు. అవునండీ... అంటూ పురంధరేశ్వరి సమాధానం ఇచ్చారు. మీరూ... ఇలా వేచి ఉండాలా? అంటూ కన్సల్టేషన్‌కు ఆహ్వానించారు. డాక్టర్ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరిస్తూ సార్.. ఇంత మంది ఇక్కడ వెయిట్ చేస్తుంటే.. అందరినీ కాదని ప్రత్యేకంగా రావడం నాకు నచ్చదని సమాధానం ఇచ్చారు.*

*పురంధరేశ్వని నిరాడంబరతకు ముచ్చట పడిన డాక్టర్ సరేనమ్మా... అంటూ చిరునవ్వుతో తన గదికి వెళ్ళారు. డాక్టర్ కృష్ణారావు నివేదితను పరీక్షిస్తూ అమ్మా మీరు ఎప్పుడు వైద్య సహాయం అవసరమైనా, ముందుగా కబురు చేయాలని సలహా ఇచ్చారు. నేనేదో అనుకోకుండా బయటకు వచ్చాను... మిమ్మల్ని గతంలో చూసినందున గుర్తించగలిగినట్లు డాక్టర్ కృష్ణారావు పురంధరేశ్వరితో అన్నారు. పుట్టింది ఎంతో ప్రముఖ కుటుంబమైనా, పెరిగింది మెట్రోపాలిటన్ నగరమైనా, పురంధరేశ్వరి నిరాడంబరతకు సాధారణ జీవితానికి ఇది ఒక నిదర్శనం మాత్రమే.*

# ఆంధ్రుల ఆరాధ్యదైవం"అన్న" యన్.టి.ఆర్.

**మే 28 న యన్.టి.ఆర్. జన్మదినం సందర్భముగా ప్రత్యేక వ్యాసం**



తెలుగువారు 'అన్నగారు' అన్న అభిమానంతో పిలుచుకొనే నందమూరి తారక రామారావు గొప్పనటుడు, ప్రజా నాయకుడు. ఆయన తెలుగు, తమిళం మరియు హిందీ భాషలలో కలిపి దాదాపుగా 302 చిత్రాలలో నటించాడు. తన ప్రతిభను కేవలం నటనకే పరిమితం చేయకుండా పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం వహించాడు. విశ్వవిఖ్యాత నట సార్వ భౌముడుగా బిరుదాంకితుడైన ఆయన, అనేక జానపద, సాంఘీంక చిత్రాలలో వైవిధ్య భరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించడమే గాక, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలలో తెలుగు వారి హృదయాలలో శాశ్వ తంగా నిలిచిపోయాడు. రామారావు1982లో తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయ రంగప్రవేశం చేసాడు. పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తరువాత మూడు దఫాలుగా దాదాపు 8 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచాడు.

**బాల్యము, విద్యాభ్యాసము :**

నందమూరి తారకరామారావు 1923 మే 28వ తేదీన సాయంత్రం 4:32కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా, పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య చౌదరి, వెంకటరామమ్మ దంపతులకు జన్మించాడు. మొదట కృష్ణ అని పేరు పెట్టాలని తల్లి అనుకున్నప్పటికీ, మేనమామ తారక రాముడయితే బాగుటుందని చెప్పడంతో ఆ పేరు పెట్టారు. తరువాత అది కాస్తా తారక రామారావుగా మారింది. పాఠశాల విద్య విజయవాడ మునిసిపల్ హైస్కూల్‌లో చదివాడు. తరువాత విజయవాడ ఎస్.ఆర్.ఆర్. కాలేజిలో చేరాడు. ఇక్కడ విశ్వనాథ సత్యనారాయణ తెలుగు విభాగానికి అధిపతి. ఒకసారి రామారావును ఒక నాటకములో ఆడవేషం వేయమన్నాడు. అయితే రామారావు తన మీసాలు తీయడానికి 'ససేమిరా' అన్నాడు. మీసాలతోనే నటించడం వలన ఆయనకు "మీసాల నాగమ్మ" అనే పేరు తగిలించారు. 1942 మే నెలలో 20 ఏళ్ళ వయస్సులో మేనమామ కుమార్తె అయిన



బసవరామతారకంను పెళ్ళి చేసుకున్నాడు. "వివాహో విద్యానాశాయ" అన్నట్లు పెళ్ళయిన తరువాత పరీక్షల్లో రెండుసార్లు తప్పాడు. తర్వాత గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో చేరాడు. అక్కడ కూడా నాటక సంఘాల కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవాడు. ఆ సమయంలోనే నేషనల్ ఆర్ట్ థియేటర్ గ్రూప్ అనే నాటక సంస్థను స్థాపించి కొంగర జగ్గయ్య, ముక్కామల, నాగభూషణం, కె.వి.ఎస్. శర్మ తదితరులతో "చేసిన పాపం" వంటి ఎన్నో నాటకాలు ఆడాడు. తర్వాతి కాలంలో ఈ సంస్థ కొన్ని చిత్రాలను కూడా నిర్మించింది. ఎన్టీఆర్ మంచి చిత్రకారుడు కూడా. రాష్ట్ర వ్యాప్త చిత్రలేఖన పోటీలలో ఆయనకు బహుమతి కూడా లభించింది. సుభాష్ చంద్రబోసు విజయవాడ వచ్చినప్పుడు ఎన్టీఆర్ బోసు బొమ్మను చిత్రించి ఆయనకు కానుకగా ఇచ్చాడు.

**కుటుంబం :**

తారకరామారావు, బసవతారకం దంపతులకు 11 మంది సంతానం. పదకొండు మందిలో ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ, మోహనకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ కుమారులు కాగా, గారపాటి లోకేశ్వరి, దగ్గుబాటి పురంధేశ్వరి, నారా భువనేశ్వరి, కంటమనేని ఉమా మహేశ్వరి కుమార్తెలు.

**చలనచిత్ర జీవితం :**

రామారావు కాలేజిలో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు వారి ఆస్తి మొత్తం ఏవో కొన్ని కారణాల వల్ల హరించుకుపోయింది. అప్పుడు యుక్తవయసులో ఉన్న రామారావు జీవనం కోసం అనేక పనులు చేసాడు. కొన్ని రోజులు పాలవ్యాపారం, తరువాత కిరాణా కొట్టు, ఆపై ఒక ముద్రణాలయాన్ని కూడా నడిపాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసేవాడు కాదు.

రామారావు 1974లో పట్టభద్రుడయ్యాడు. తదనంతరం ఆయన మద్రాసు సర్వీసు కమీషను పరీక్ష రాసాడు. పరీక్ష రాసిన 1100 మంది నుండి ఎంపిక చేసిన ఏడుగురిలో ఒకడుగా నిలిచాడు. అప్పుడు ఆయనకు మంగళగిరిలో సబ్ – రిజిస్ట్రారు ఉద్యోగం లభించింది. అయితే సినిమాలలో చేరాలనే ఆశయం కారణంగా ఆ ఉద్యోగంలో మూడు వారాలకంటే ఎక్కువ ఉండలేకపోయాడు.

ప్రముఖ నిర్మాత బి.ఏ.సుబ్బారావు ఎన్టీఆర్ ఫోటోను ఎల్వీప్రసాదు దగ్గర చూసి, వెంటనే ఆయనను మద్రాసు పిలిపించి పల్లెటూరి పిల్ల సినిమాలో కథానాయకుడిగా ఎంపికచేసాడు దీనికి గాను రామారావుకు వెయ్యి నూటపదహార్ల పారితోషకం లభించింది. వెంటనే ఆయన తన సబ్–రిజిస్ట్రారు ఉద్యోగానికి రాజీనామా చేసేసాడు. కానీ సినిమా నిర్మాణం వెంటనే మొదలవలేదు. ఈలోగా మనదేశం అనే సినిమాలో అవకాశం రావడంతో దానిలో నటించాడు. అంచేత ఆయన మొదటిసారి కెమేరా ముందు నటించిన సినిమా మనదేశం అయింది. 1949తో వచ్చిన ఆ సినిమాలో ఆయన ఒక పోలీసు ఇన్స్పెక్టర్ పాత్ర పోషించాడు. 1950లో పల్లెటూరి పిల్ల విడుదలైంది. అదే సంవత్సరం ఎల్వీ ప్రసాదు షావుకారు కూడా విడుదలైంది. రెండు



సినిమాల తరువాత ఎన్టీఆర్ తన నివాసం మద్రాసుకు మార్చివేశాడు థౌజండ్ లైట్స్ ప్రాంతంలో ఒక చిన్న గదిని అద్దెకు తీసుకొని అందులో ఉండేవాడు. ఆయనతో పాటు ఆ గదిలో యోగానంద్ (తరువాతి కాలంలో నిర్మాత అయ్యాడు) కూడా ఉండేవాడు.

1951లో కె.విరెడ్డి పాతాళభైరవి, దాని తరువాత అదే సంవత్సర బి.ఎన్.రెడ్డి మల్లీశ్వరి, 1952లో ఎల్వీ ప్రసాదు పెళ్ళిచేసిచూడు, ఆ తరువాత వచ్చిన కమలాకర కామేశ్వరరావు చిత్రం చంద్రహారం ఆయనకు నటుడిగా గొప్ప కీర్తిని సంపాదించి పెట్టాయి. ఈ సినిమాలన్నీ విజయవారివే. ప్రతీ సినిమాకు నెలకు 500 రూపాయలు జీతం మరియు 5000 రూపాయల పారితోషికమూ ఇచ్చారు. పాతాళభైరవి 34 కేంద్రాలలో 100 రోజులు ఆడి అప్పట్లో సంచలనం సృష్టించింది. తన ఉంగరాల జుట్టుతో, స్పురద్రూపంతో, వెలుగులు విరజిమ్మే నవ్వుతో ఆంధ్రదేశ ప్రజలను ఆకట్టుకుని వారి మనసుల్లో నిలిచిపోయాడు.

1956 లో విడుదలైన మాయా బజార్‌లో ఆయన తీసుకున్న 7500 రూపాయల పారితోషికం అప్పట్లో అత్యధికం అని భావిస్తారు. 1959లో ఏ.వియం. ప్రొడక్షన్స్ వారు నిర్మించి, విడుదల చేసిన భూకైలాస్ చిత్రంలో రావణబ్రహ్మ పాత్రకు రామారావు ప్రాణప్రతిష్ట చేసాడు. 1960లో విడుదలైన శ్రీ వేంకటేశ్వర మహత్త్యం భారీ విజయం సాధించింది. శ్రీ మద్విరాటపర్వములో ఆయన ఐదు పాత్రలు పోషించాడు. ఆ విధంగా 1950లలో ఎన్టీఆర్ ఎంతో ప్రజాదరణ పొందిన నటుడిగా ఎదిగాడు. సంవత్సరానికి 10 సినిమాల చొప్పున నటిస్తూ ఉండేవాడు. 1963లో విడుదలైన లవకుశ అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఎన్టీఆర్ సినిమాల్లోకి వచ్చిన 22 సంవత్సరాల వరకు ఆయన పారితోషికం 4 లేదా 5 అంకెల్లోనే ఉండేది 1972 నుంచి ఆయన పారితోషికం లక్షల్లోకి చేరింది.

ఎన్టీఆర్ దర్శకత్వంలో వచ్చిన మొదటి చిత్రం 1961లో విడుదలైన సీతారామ కళ్యాణం. ఈ చిత్రాన్ని తన సోదరుడు త్రివిక్రమరావు ఆధీనంలోని “నేషనల్ ఆర్ట్ ప్రొడక్షన్స్” పతాకంపై విడుదల చేసాడు. 1977లో విడుదలైన దానవీరశూర కర్ణలో ఆయన మూడు పాత్రల్లో నటిస్తూ స్వయంగా దర్శకత్వం చేసాడు. 1978లో విడుదలైన శ్రీరామ పట్టాభిషేకం సినిమాకు కూడా ఆయన దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ నటించిన సాంఘిక చిత్రాలు అడవిరాముడు, యమగోల గొప్ప బాక్సాఫీసు విజయం సాధించాయి. 1991 ఎన్నికల ప్రచారం కోసం ఆయన నటించి, దర్శకత్వం వహించిన బ్రహ్మర్షి విశ్వామిత్ర 1990లో విడుదలైంది.

ఎన్టీఆర్ క్రమశిక్షణలో చాలా ఖచ్చితంగా ఉండేవాడు. గంభీరమైన తన స్వరాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజు మద్రాసు మెరీనా బీచ్‌లో అభ్యాసం చేసేవాడు  నర్తనశాల సినిమా కోసం ఆయన వెంపటి చినసత్యం దగ్గర కూచిపూడి నేర్చుకున్నాడు. వృత్తిపట్ల ఆయన నిబద్ధత అటువంటిది. కెమెరా ముందు ఎన్టీఆర్ తడబడిన దాఖలాలు లేవని చెబుతూంటారు. ఎందుకంటే ఆయన డైలాగులను ముందుగానే కంఠతా పట్టేసేవాడు.

**రాజకీయ ప్రవేశం :**

1978లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వలన అపకీర్తిపాలయ్యింది. తరచూ ముఖ్యమంత్రులు మారుతూ ఉండేవారు ఐదు సంవత్సరాల కాలంలో నలుగురు ముఖ్యమంత్రులు మారారు. ముఖ్యమంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసనసభ్యులచేత నామకార్ధం ఎన్నిక చేయించేవారు. ఈ పరిస్థితి కారణంగా ప్రభుత్వం అప్రదిష్టపాలయింది.

1981లో ఊటీలో సర్దార్ పాపారాయుడు చిత్రం షూటింగు విరామసమయంలో ఒక విలేఖరి, మీకు ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాలు



నిండుతున్నాయి కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా? అని అడిగాడు. దానికి జవాబుగా నేను నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో పుట్టాను. తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాత పుట్టిన రోజు నుంచి నా వంతుగా ప్రతినెలలో 15 రోజులు తెలుగు ప్రజల సేవకోసం కేటాయిస్తాను అని  చెప్పాడు. ఆయన చేయబోయే రాజకీయ ప్రయాణానికి అది మొదటి సంకేతం.

అప్పటి నుండి ఎన్టీఆర్ తాను నటించవలసిన సినిమాలు త్వరత్వరగా పూర్తి చేసాడు. 1982 మార్చి 21న హైదరాబాద్ వచ్చినప్పుడు అభిమానులు ఆయనకు ఎర్రతివాచీ పరచి స్వాగతం పలికారు. 1982 మార్చి 29 సాయంత్రం 2:30 లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు చెప్పాడు. ఆ సమయంలోనే తన పార్టీ పేరు తెలుగుదేశంగా నిర్ణయించి, ప్రకటించాడు. పార్టీ ప్రచారానికై తన పాత చెవ్రోలెటు వ్యానును బాగుచేయించి, దానిని ఒక కదిలే వేదికగా తయారుచేయించాడు.



దానిపై నుండే ఆయన తన ప్రసంగాలు చేసేవాడు. దానిని ఆయన "చైతన్య రథం" అని అన్నాడు. ఆ రథంపై "తెలుగుదేశం పిలుస్తోంది, రా! కదలిరా!!" అనే నినాదం రాయించాడు. ఆ తరువాతి కాలంలో భారత రాజకీయాల్లో పరుగులెత్తిన ఎన్నో రథాలకు ఈ చైతన్య రథమే స్ఫూర్తి.

**ప్రచార ప్రభంజనం :**

ఎన్టీఆర్ ప్రజలను చైతన్యపరుస్తూ చైతన్యరథంపై ఆంధ్రప్రదేశ్ నలుమూలలకూ ప్రచార యాత్రను సాగించాడు. చైతన్యరథమే ప్రచార వేదికగా, నివాసంగా మారిపోయింది. ఒక శ్రామికుడివలె ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రయాణిస్తూ, ఉపన్యాసాలిస్తూ ప్రజల హృదయాలను దోచుకున్నాడు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగభరితమైన అంశాన్ని తీసుకొని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేసాడు. కాంగ్రెసు అధికారాన్ని కూకటివేళ్ళతో పెకలించివేసిన ప్రచార ప్రభంజనమది.

ఎన్టీఆర్ ప్రసంగాలు ఉద్వేగభరితంగా, ఉద్రేకపూరితంగా ఉండి, ప్రజలను ఎంతో ఆకట్టుకునేవి. ముఖ్యమంత్రులను తరచూ మార్చడం., అదీ ఢిల్లీ పెద్దల నిర్ణయం ప్రకారమే తప్ప, శాసనసభ్యుల మాటకు విలువ లేకపోవడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకొని తన ప్రసంగాలను మలచుకున్నాడు. కాంగ్రెస్ నాయకులు కుక్కమూతి పిందెలనీ, కొజ్జాలనీ, దగాకోరులనీ, దగుల్బాజీలని, అధిష్టానం చేతిలో కీలుబొమ్మలనీ తీవ్రపదజాలంతో విమర్శించాడు. కాంగ్రెస్ పార్టీ కారణంగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్నదనీ, దాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారనీ విమర్శిస్తూ, ఆ ఆత్మగౌరవ పునరుద్ధరణకే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పాడు. కాంగ్రెసు నిర్వాకానికి అప్పటికే విసుగు చెందిన, ప్రజలు ఆయన



నినాదం పట్ల ఆకర్షితులయ్యారు.

1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలను ప్రకటించారు తెలుగుదేశం 199, కాంగ్రెస్ 60, సి.పి.ఐ. 4, సి.పి.ఎం. 5, బిజెపి 3 సీట్లు గెలుచుకున్నాయి. 97 ఏళ్ళ సుదీర్ఘచరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ 9 నెలల తెలుగుదేశం పార్టీ చేతుల్లో ఓడిపోయింది. ఆయన విజయానికి అప్పటి దినపత్రికలు ముఖ్యంగా ఈనాడు – ఎంతో తోడ్పడ్డాయి.

**రాజకీయ ఉత్థాన పతనాలు :**

1970లలో ఎదుర్కొన్న చిన్నపాటి ఒడిదుడుకులు తప్పించి, ఎన్టీఆర్ సినిమా జీవితం విజయవంతంగా, అప్రతిహతంగా సాగిపోయింది. అయితే ఆయన రాజకీయ జీవితం అలా నల్లేరుపై నడకలా సాగలేదు. అద్భుతమైన విజయాలకూ, అవమానకరమైన అపజయాలకూ మధ్య తూగుటూయలలా సాగింది. ఎన్నికల ప్రచార సమయంలో ఎన్టీఆర్ కాంగ్రెస్ నాయకులపై చేసిన ఆరోపణల కారణంగానూ, ఎన్నికల్లో తెలుగుదేశం చేతిలో కాంగ్రెసు పొందిన దారుణ పరాభవం వల్లనూ, ఆ రెండు పార్టీల మధ్య వైరి భావం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య ఉండే ప్రత్యర్థి భావన కాక శతృత్వ భావన నెలకొంది. ఇది తెలుగుదేశం పాలిత ఆంధ్రప్రదేశ్ కు కాంగ్రెస్ పాలిత కేంద్రానికి మధ్య వివాదంగా మారే వరకు వెళ్ళింది. కేంద్రం మిథ్య అనేంతవరకు ఎన్టీఆర్ వెళ్ళాడు.

1983 శాసనసభ ఎన్నికల్లో ఆయన సాధించిన అపూర్వ విజయం ఆయన రాజకీయ జీవితంలో అత్యున్నత ఘట్టం. అధికారం చేపట్టిన తరువాత, అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నాడు. ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ తగ్గింపు వీటిలో ప్రధానమైనది. ఈ నిర్ణయాల కారణంగా చాలా వేగంగా ప్రజాభిమానం కోల్పోసాగాడు. 1984 ఆగస్టు 16న నాదెండ్ల భాస్కరరావు, అప్పటి గవర్నరు





రాంలాల్, ప్రధానమంత్రి ఇందిరా గాంధీల లోపాయికారీ సహకారంతో రామారావును అధికారం నుండి తొలగించి, తాను దొడ్డిదారిన గద్దెనెక్కడంతో తిరిగి రామారావు ప్రజల్లోకి వెళ్ళాడు. జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడు. ఈ ప్రజాస్వామ్య పునరుద్దరణ ఉద్యమంలో మిత్రపక్షాలు ఆయనకు ఎంతో సహాయం చేసాయి. ఫలితంగా సెప్టెంబరు 16న రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించడం కేంద్రప్రభుత్వానికి తప్పిందికాదు. నెలరోజుల్లోనే, ఆయన ప్రభ తిరిగి శిఖరాగ్రానికి చేరిన సందర్భమిది.

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడు. 1984లో సినిమారంగంలో "స్లాబ్ విధానము"ను అమలు పరిచాడు. ప్రభుత్వానికి ఖర్చు తప్ప ఎందకూ పనికిరాదని



శాసనమండలి రద్దుచేశాడు (1985 జూన్1 న అధికారికంగా మండలి రద్దయింది) హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ కట్టపై (ట్యాంకుబండ్ నందు) సుప్రసిద్ధులైన తెలుగువారి విగ్రహాలు నెలకొల్పాడు. నాదెండ్ల కుట్ర కారణంగా శాసనసభలో తనకు తగ్గిన ఆధిక్యతను తిరిగి సంపాదించే ఉద్దేశ్యంతో మార్చి 1985లో ప్రజల తీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలకు వెళ్ళాడు. ఆ ఎన్నికలలో 202 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చాడు.

1985-89 మధ్యకాలంలో తన ఏకస్వామ్యపాలన వలన ఎన్టీఆర్ ఎంతో అప్రదిష్టపాలయ్యాడు. పార్టీలోను, ప్రభుత్వం లోను అన్నీ తానే అయి నడిపించాడు. ప్రజల్లో నిరసన భావం కలగడానికి ఇది ప్రధాన కారణమైంది. 1989లో ఎన్నికలకు కొద్ది నెలల ముందు మొత్తం మంత్రి వర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి కొత్త మంత్రుల్ని తీసుకున్నాడు. ఈ కాలంలో జరిగిన కొన్ని కులఘర్షణలు కూడా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసాయి. 1989 ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రభావం చూపింది. కాంగ్రెసు తెలుగుదేశాన్ని చిత్తుగా ఓడించి తిరిగి



అధికారానికి వచ్చింది. ఎన్నికల్లో ఓడిపోయినా భారతదేశంలోని ప్రాంతీయ పార్టీలన్నిటినీ, కమ్యూనిస్టులతో కలిపి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ అనే ఒక సంకీర్ణాన్ని ఏర్పాటుచేయటంలో ఎన్టీఆర్ విజయం సాధించాడు. 1991లో నంధ్యాల లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థిగా అప్పటి ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు నిలబడగా, ప్రధానమంత్రి అయిన ఒక తెలుగువాడికి గౌరవ సూచకంగా ఎన్టీఆర్ ఎవరినీ పోటీగా నిలబెట్టలేదు.



1989-94 మధ్యకాలం ఎన్టీఆర్ రాజకీయ చరిత్రలో అత్యంత నిమ్నదశగా చెప్పవచ్చు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభలో అధికార కాంగ్రెసు పార్టీచేతిలో అవమానాలు పొందాడు. శాసనసభలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణ ఏ స్థాయిలో ఉండేదంటే - ఈ కాలంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులను 9 సార్లు సభ నుండి బహిష్కరించారు. ఈ కాలంలో నాలుగు సినిమాలలో నటించాడు కూడా. తన జీవిత కథ రాస్తున్న లక్ష్మీపార్వతిని 1993 సెప్టెంబరులో పెళ్ళిచేసుకున్నాడు. రామారావు వ్యక్తిగత జీవితంలో ఇదో కీలకమైన మలుపు. ఆయన వ్యక్తిగత జీవితం, కుటుంబ సభ్యులతో ఆయన సంబంధాలపై ఈ పెళ్ళి కారణంగా నీడలు కమ్ముకున్నట్లు కనిపించాయి.

1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్యనిషేదం, వంటి హామీలతో, మునుపెన్నడూ ఏ పార్టీకూడా సాధించనన్ని స్థానాలు గెలిచి మళ్ళీ అధికారంలోకి వచ్చాడు. ప్రభుత్వం ఖజానాకు ఎంత భారంపడినా కూడా ఎన్టీఆర్ తన హామీలను అమలుపరిచాడు అయితే ఆయన రెండవ భార్య లక్ష్మీపార్వతి పార్టీ, ప్రభుత్వ విషయాలలో విపరీతంగా కలుగజేసుకోవటం వలన ఆయన చాలా సమస్యలు ఎదుర్కొనవలసి వచ్చింది. పార్టీలో ప్రముఖులు అభద్రతా భావాన్ని ఎదుర్కొన్నారు. పార్టీలో ముదిరిన సంక్షోభానికి పరాకాష్టగా ఆయన అల్లుడు, ఆనాటి మంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు తిరుగుబాటు చేసాడు. అంతటితో ఎన్టీఆర్ రాజకీయ జీవితం ముగిసినట్ల యింది. అనతికాలంలోనే 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో ఎన్టీఆర్ మరణించాడు.

ముప్పైమూడేళ్ళ తెర జీవితం లోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడు. ఆయన మరణించినప్పుడు ఈనాడు పత్రికలో శ్రీధర్ వేసిన ఈ కార్టూను ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ పట్ల ఉన్న అభిమానానికి అద్దం పడుతుంది.

**ఎన్టీఆర్ జాతీయ పురస్కారం :**

ఎన్టీఆర్ పేరిట సినిమా ప్రముఖులకు




జీవిత కాలంలో చేసిన సేవకు గుర్తింపుగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996లో నెలకొల్పింది. 2002 వరకు ఇస్తూ వచ్చిన ఈ అవార్డును ప్రభుత్వం తరువాత నిలిపివేసింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 2006 జనవరి 18 న ఈ పురస్కారాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఎన్టీఆర్ ముద్దుల 'చిన్నమ్మ'

పురంధరేశ్వరిని తెలిసినవారు. ఆమె నియోజకవర్గ ప్రజలు ప్రేమగా చిన్నమ్మ అని పిలుస్తుంటారు. ఆమె అసలు పేరులోని ఉచ్చారణ క్లిష్టత వల్ల కానివ్వండి, ఆమెను మరింత ప్రేమగా పిలుచుకోవాలన్న అభిమానంతో కానివ్వండి ఆమెకు అసలు పేరుక ంటే చిన్నమ్మ పేరే బాగా ప్రాచుర్యం పొందింది. ఇంతకు ఈ చిన్నమ్మ పేరు ఎలా వాడుకలోకి వచ్చింది! నాన్న నందమూరి తారకరామారావు నోట ఈ పిలుపురాగానే ఆయన ముఖంలోని గాంభీర్యం మటుమాయమైపోయి గారాబం చోటుచేసుకునేది. ఇంట్లో మిగతా వారెవరూ ఆయనతో మాట్లాడటానికి భయపడే క్షణాల్లో ఆయన తన ముద్దుల కూతురు పురంధరేశ్వరిని చిన్నమ్మా అని సాదరంగా దగ్గరకు పిలిచేవారు. దాంతో వాతావరణం ఆహ్లాదకరంగా చల్లగా మారిపోయేది. ఇంటి పనుల దగ్గర నుంచి బయటి సీరియస్ వ్యవహారాల వరకు అన్ని విషయాలను ఎవరైనా తనతో ప్రస్తావిస్తే చిన్నమ్మతో మాట్లాడండి అని ఆయన బదులిచ్చేవారు. జయకృష్ణ, హరికృష్ణ, బాలకృష్ణ వగైరా తన కుమారులు కుమార్తెలు ఎవరైనా ఏ విషయం తనను అడిగినా చిన్నమ్మతో చెప్పారా అని ఆయన ప్రశ్నించేవారు. ఈ ప్రేమ ఆయనలో ఊరికే ఉట్టిపడిందికాదు. చిన్నతనం నుండి ఏ విషయాన్నైనా ఇట్టే గ్రహించే సూక్ష్మగ్రాహిగా చిన్నమ్మ అందరి దృష్టిని ఆకర్షించారు. అంతేకాదు తక్కువగా మాట్లాడటం, మృదు స్వభావం అలాగే అవసరమనుకున్నప్పుడు తండ్రితో నైనా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం చిన్నమ్మలోని విశిష్ట లక్షణాలు. ఈ లక్షణాలే ఆమె పట్ల ఎన్.టి.ఆర్.లో ప్రత్యేక ప్రేమను అభిమానాన్ని కలిగించాయి. అవే ఆయన చేత తరచుగా చిన్నమ్మా అని ముద్దుగా సంబోధింపచేశాయి. ఎప్పుడూ క్షణం తీరికలేకుండా ఉండే ఎన్.టి.ఆర్. ఏకాస్త వ్యవధి దొరికినా చిన్నమ్మను దగ్గరకు తీసుకొని అనేక విషయాలు బోధించేవారు.

**ఎన్టీఆర్ విశిష్టత :**

★ సిసలైన ప్రజానాయకుడు ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో, ఆయన సమకాలికుల్లో ఆయనంతటి ప్రజానాయకుడు మరొకరు లేరు.

★ వటవృక్షంలాంటి కాంగ్రెసు పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో దీటైన ప్రత్యామ్నాయాన్ని నిలబెట్టిన గొప్పదన పూర్తిగా ఎన్టీఆర్‌దే.

★ పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి ఆయన. ఈ కారణాల వల్లనే కాంగ్రెసు పార్టీని ఎదుర్కొని స్థిరమైన ప్రభుత్వాన్నీ, ప్రభావవంతమైన ప్రతిపక్షాన్ని రాష్ట్ర ప్రజలకు ఇవ్వగలిగాడు.

★ తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి న వ్యక్తి ఎన్టీఆర్.

★ స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత రామారావుదే.

★ బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం ఆయనకు దక్కింది.

★ రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి, తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడు.

★ తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌దే.

★ దేశంలో ప్రధాన ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చిన నేత ఆయన.

★ ఎందరో క్రొత్తవారిని, బాగా చదువుకున్నవారిని రాజకీయాలకు పరిచయం చేసి, ఒంటిచేత్తో వారిని గెలిపించిన ప్రజానాయకుడు ఆయన.

# సహజనటి కన్నాంబ



సినిమా

**తెలుగు సినిమా ప్రారంభమైన తొలినాళ్ళ నుంచీ దాదాపు మూడు దశాబ్దాల పాటు మూడు తరాల ప్రేక్షకుల్ని తన నటనా చాతుర్యంతో అలరించి, తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పదిలపరుచుకున్న కన్నాంబ.**

**కన్నాంబ పూర్తి పేరు పసుపులేటి కన్నాంబ. 1912 సెప్టెంబరు 20న కడపలో జన్మించింది. 1964 మే 7వ తేదీన మద్రాసులో మరణించింది. ఆ కాలంలో 'గ్లిజరిన్ లేకుండా కన్నీళ్ళు కార్చగల మహానటి' అని కన్నాంబ గురించి ప్రత్యేకంగా చెప్పుకునే వారు. దుఃఖ సన్నివేశాల్లో తన సహజనటనతో ప్రేక్షకుల్ని కన్నీళ్ళ పర్యంతం చెయ్యడం కన్నాంబకే సాధ్యమైంది ఆ రోజుల్లో.**

జన్మించింది కడపలో నైనా కన్నాంబ రంగస్థమెక్కింది ఏలూరులో. 'హరిశ్చంద్ర', 'కనకతార', 'రంగూన్ రౌడి', 'సావిత్రి', 'ప్రహ్లాద', 'కృష్ణలీల' మొదలైన అనేక రంగస్థల నాటకాలతో ఆంధ్రదేశంలో సంచలనం రేకెత్తించింది. ఏ పాత్ర పోషించినా కరుణ, రౌద్ర రసాలకి ఆమె అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. కన్నాంబ నాటకాల్లో వేషాలు వేసే రోజుల్లో కడారు భగవానుల నాగభూషణం (కె.బి. నాగభూషణం) ఆ నాటకాలకి ప్రయోక్తగా ఉండేవారు. తదుపరి ఇద్దరూ భార్యాభర్తలయ్యారు. నాగభూషణం గారికి వేరే భార్యా, పిల్లలూ ఉన్నారు. ఇద్దరూ కలసి 'శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి' అనే సంస్థని ప్రారంభించి సొంతంగా నాటకాలు ప్రదర్శించేవారు. తరువాతి కాలంలో అదే బానర్‌తో సినీ నిర్మాణ సంస్థని కూడ స్థాపించారు.

కన్నాంబ నటించిన మొదటి సినిమా 'హరిశ్చంద్ర' 1935లో విడుదలైంది. దీనికి దర్శకత్వం వహించింది పి. పుల్లయ్య. ఆయనకీ అదే మొదటి సినిమా. ఈ సినిమాని కొల్హాపూర్‌లో తీశారు. ఇందులో నటించడానికి అప్పటికే రంగస్థలమ్మీద పేరు తెచ్చుకున్న కన్నాంబ గారిని బుక్ చేసుకునేందుకు వెళ్ళినప్పుడు, ఆ నాటకాల ట్రూప్ మేనేజర్ కన్నాంబతో బాటు మరో 22 మందిని కూడా తీసుకుంటేనే గానీ కుదరదన్నారు. కన్నాంబ కోసమని మరో 22 మందికి కూడా వేషలిచ్చారు. 'హరిశ్చంద్ర' సినిమాలో...!

30 సంవత్సరాల సినీ జీవితంలో తెలుగు, తమిళ, హిందీ భాషలో దాదాపు వంద పైగా సినిమాల్లో నటించింది కన్నాంబ. సుమారు పాతిక పైగా చిత్రాలని సొంత బేనర్‌లో నిర్మించారు. 1941లో సొంత బేనర్ మీద మొదటిసారిగా 'తల్లిప్రేమ' అనే చిత్రాన్ని నిర్మించారు కన్నాంబ, నాగభూషణం. దీనికి దర్శకుడు జ్యోతిష్ చంద్ర. మాటల రచయిత కొవ్వలి (వేయి నవలల తెలుగు రచయిత). తమ రెండో సినిమా 'తులసి' నుంచీ నాగభూషణం గారే దర్శకత్వం చేయడం మొదలుపెట్టారు. శ్రీ రాజరాజేశ్వరి బేనర్ అంటే అందరికీ ఖచ్చితంగ అనకున్న సమయానికి పారితోషికాలు ఇచ్చే సంస్థ అని అందరూ మెచ్చుకునేవారు. తరువాత దశాబ్దంలో సినీరంగంలో కాలు పెట్టిన ఎన్టీఆర్, అక్కినేని, ఎస్.వి. రంగారావు మొదలైన వారు కన్నాంబ సొంత చిత్రాల్లో నటించి నటనలో కొన్ని మెట్లు పైకి వెళ్ళారు.

ప్రముఖ రచయిత ఆరుద్రగారు తన చిన్నతనంలో కన్నాంబ నటించిన 'చండిక' అన్న సినిమా చూసి **కత్తిపట్టిన కన్నాంబేక్షన్ కన్నాం..కన్నాం.**



1938 ప్రాంతాల్లో రోహిణీ వారి 'గృహలక్ష్మి' షూటింగ్ లో ఒక సన్నివేశంలో 'దేవుడు లేడూ! సత్యం జయించదూ...!' అంటూ పిచ్చి దాని వేషంలో కన్నాంబ మద్రాసులోని చైనా బజార్ మధ్యగా పరుగెట్టింది. ఆమె నిజంగా పిచ్చిదేననుకుని ఏ బస్సు కిందపడుతుందో నని ఆమెని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళారు. తర్వాత ప్రొడక్షన్ వాళ్ళు వెళ్ళి కన్నాంబ గారు సినిమా నటి అనీ, ఆ దృశ్యం షూటింగ్‌లో భాగమనీ చెప్పి ఆమెని విడిపించుకుని వచ్చారు. అదీ కన్నాంబ సహజనటనకి ఒక చిన్న ఉదాహరణ.!

సుత్తిదెబ్బల కన్నాంబ డైలాగ్
విన్నాం..విన్నాం..
అని ఒక గేయం వ్రాశారు. అప్పటికి ఆయన వయస్సు 12 సంవత్సరాలు..!

1964లో కన్నాంబ పోయాక నాగభూషణం గారు ఒంటరి వాడైపోయాడు. మానసికంగా, భౌతికంగా కృంగిపోయారు. ఐనా ఎం.జి.రామచంద్రన్‌తో ఒక తమిళ సినిమా తీద్దామనుకున్నాడు. కానీ పూర్తి కాలేదు. అప్పులు పాలై అంతవరకూ సంపాదించినదంతా తుడిచిపెట్టుకుపోయింది. చివరి రోజుల్లో పాండి బజార్‌లో కాలినడకన వెళ్ళేవారు. చూసిన వాళ్ళు కళ్ళనీళ్ళు పెట్టుకునేవాళ్ళు. అక్కినేని మరికొంతమంది కలిసి కొంత మూలధనాన్ని ఆయన పేర బ్యాంకులో వేసి, దాని మీద వచ్చే వడ్డీతో ఆయన బతికేలా ఏర్పాటు చేశారు. గాలీ, వెలుతురూ సరిగా లేని గదిలో, ఒక చిన్న ట్రంకు పెట్టెతో, కన్నాంబ ఫోటోలతో, జ్ఞాపకాలతో తన చివరి రోజులని అతి దీనంగా గడిపిన కదారు నాగభూషణంగారు 1976లో మరణించారు. దానితో తెలుగు సినీ చరిత్రలో ఆ జంట కథ ముగిసింది.!

కన్నాంబ, నాగభూషణం గార్లకి పిల్లలు లేరు. ఒకమ్మాయిని దత్తత చేసుకుని పెంచుకున్నారు. ఆమెకి ప్రముఖ దర్శకుడు సి.పుల్లయ్య గారి అబ్బాయి సి.ఎస్.రావు కి ఇచ్చి 1958లో పెళ్ళి చేశారు. ఐతే సి.ఎస్.రావుగారు 1963లో సినీ నర్తకి రాజసులోచనని రెండో పెళ్ళి చేసుకున్నారు. కన్నాంబ చనిపోయేప్పుడు వ్రాసిన విల్లులో తన ఆస్థి అంతా తన పెంపుడు కూతురికే దక్కేట్లు వ్రాశారనీ, నాగభూషణం గారికి ఏమీ ఇవ్వలేదని ఒకవాదుక ఉంది. అందువల్ల కూడా నాగభూషణం గారు కృంగిపోయి ఉంటారని కొందరంటారు.

**కన్నాంబ మరణించి నప్పుడు మద్రాసులోని తమిళ, తెలుగు చిత్రపరిశ్రమలు రెండూ చలించి పోయాయి. ఎం.జి.ఆర్. దగ్గర నుంచీ అందరూ శ్రద్ధాంజలి ఘటించారు. కన్నమ్మ పేట స్మశానంలో కన్నాంబ మృతదేశహాన్ని ఖననం చేశారు. ఐతే మరునాడు అక్కడికి వెళ్ళిన కొందరికి ఆమె సమాధి తవ్వేసి కనిపించింది. ఎవరో దొంగలు ఆమె శవానికి ఉన్న ఖరీదైన పట్టుచీర కోసం ఆ పని చేశారని అనుకున్నారు. లోకంలో అధమాధములు అప్పటికీ ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు.**



# 125 సంవత్సరాల మేడే చరిత్ర



**వలేటి వెంకటేశ్వర్లు**
రాష్ట్రపతి అవార్డు గ్రహీత

125 సం॥ల నాడు 1886 మే1న ఎనిమిది గంటల పనిదినం కావాలని చికాగో కార్మికులు గొంతెత్తి పలికిన రోజు అది ఆనాడు కొట్లాది కార్మికుల ఆర్తనాదం. న్యాయమైన హక్కుల కోసం జరిపిన పోరాటం. సమ్మెకు దిగిన చికాగో కార్మికులపై ప్రభుత్వం పశుత్వం ప్రదర్శించింది. నిండు ప్రాణాలను తీసింది. మరికొందరిని ఉరి తీసింది. ఎందరినో రక్తంలో ముంచింది. రక్తపాతం చేసింది. చికాగో పోరాట స్మృతి చిహ్నంగా మే1న ప్రతి సంవత్సరం ప్రపంచ కార్మికులందరు మేడే వేడుక చేసుకుంటున్నారు.

వందల వేల సంవత్సరాల ఇతిహాసంలో మానవుడు ప్రకృతిపై పోరాడుతూ ఎన్నెన్నో విజయాలు సాధించాడు. పనిముట్లను కనిపెట్టాడు. పరిశ్రమను నిర్మించాడు. సంపదలను సృష్టించాడు. కాని తరతరాలుగా సాధించుక్ను విజయాలను కొద్దిమంది దోపిడీ దొంగలు సొంతం చేసుకున్నారు. శ్రమను, శ్రమశక్తిని దోచుకున్నారు. శ్రమ చేసేవాడు – శ్రమ ఫలితాన్ని మింగేసేవాడు, బానిస – బానిస యజమాని, భూస్వామి – పాలేరు పెట్టుబడిదారు – కార్మికునిగా, సమాజంలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కాయకష్టం చేస్తూ రెక్కలు ముక్కలుచేసుకున్నా డొక్కలు నిండటం లేదు. శ్రమలో సంపద పెంచే శ్రామికుడికి సరైన న్యాయం జరిగేదెప్పుడు? అనే ప్రశ్న ఉదయించినపుడు –

ప్రపంచకార్మికులారా! ఏకం కండోయ్ వినిపించిందొక మెరుపులాంటి పిలుపు. ఇంతవరకు జరిగిందంతా వర్గ పోరాటాల చరిత్ర. తరతరాల దోపిడీకి చరమాంకం పాడాలని, బానిస సంకెళ్ళను బద్దలుకొట్టి, సమసమాజం స్థాపించాలని, శ్రమ జీవులు ఒక్కటిగా సమైక్యంగావాలని – యుగ స్రష్టలు, కారల్ మార్క్స్ – ఏంజల్ 1848లో ఎక్కుపెట్టిన గాండీవం అది.

పోయేదేముంది బానిస సంకెళ్ళు తప్ప – అంతిమ విజయం మనదని అందించిన సందేశమిది. కార్మిక వర్గానకది సమరశంఖారావమయ్యింది. గొంతు గొంతు

కలసి ఉద్వేగపు కెరటాలయ్యాయి. యూరప్ ఖండంలోని కార్మిక వర్గములో చైతన్యం పెల్లుబికి గొంతెత్తి పలికింది.

తత్ఫలితంగా జర్మనీ, ఫ్రాన్స్ దేశాల కార్యవర్గం సమరాలను సాగించి ఎన్నో హక్కులు సాధించుకున్నవి. ఆ చైతన్యం ముందుకు నడిపేందుకు ప్రపంచ కార్మిక వర్గాన్ని సంఘటితం చేసేందుకు 1864లో కారల్‌మార్క్స్ ఏంగెల్స్ లండన్‌లో ప్రథమ అంతర్జాతీయ కార్మిక సంస్థను స్థాపించారు. కార్మిక వర్గ సమరశీల శక్తులన్నింటిని ఒక మహా సైన్యంగా నడిపించారు.

ఇంతలో 1871లో ప్యారీస్ కార్మికవర్గం పీడించే భూర్జువా వర్గాన్ని తరిమికొట్టి అధికారం చేపట్టింది. ప్యారీస్ కమ్యూన్‌ని స్థాపించింది. అప్పటికింకా అమెరికా దేశంలోని కార్మికవర్గం చీకటి బ్రతుకుల వెతలతో చితికిపోయింది. దోపిడీ వర్గాల పద ఘటనల క్రింద నలిగిపోతుంది. రోజుకు 14 నుండి 18 గంటల లాభం కోసం శ్రామికుల శక్తిని యజమానులు పిండుతున్న కాలమది. పిల్లలు, స్త్రీలు, వృద్ధులు అనే విచక్షణ లేకుండా యజమానుల రాక్షసత్వానికి అధికారం, అహకారం దానికి బలవుతున్న రోజులవి. కార్మికవర్గం తన శరీరాలకు కొంత విశ్రాంతి కావాలన్నది. విసిగి వేశారి చికాగో నగరం శిగారో కార్మికులు, వడ్రంగి పనివారు చేతివృత్తుల వారు 8 గంటల పనిదినాలు కావాలని తెగించి సమ్మెకు దిగారు.

1886 మే 1న పరిశ్రమలన్నీ మూసివేసి, లక్షలాది కార్మికులు సమ్మె చేశారు. కలసి కట్టుగా ముందుకు రమ్మని ఇతర కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు. అది చూసిన యజమానులకు మతిపోయింది. శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలతో మే 3వ తేదీన విరుచుకుపడ్డారు. కార్మికుల రక్తంతో చికాగో నగరం ఎరుపెక్కింది. రక్తపు టేరులలో ముంచెత్తిన పతాకం అరుణకిరణమయ్యింది. కార్మికుల గుండెల్లో రగిలిన ఆవేశం మరిగి సెగలుపొగలయ్యాయి. మే4వ తేదీన 'హే' మార్కెట్ వద్ద బానిస బంధనాల ఉక్కు చట్రాలను ధిక్కరించి సమర శంకారావం పూరించాయి. కార్మిక నాయకులైన అగస్టుస్పైస్, ఆల్బర్ట్ పార్సన్స్, అడాల్స్ ఫిషర్, జార్జ్ ఏంగెల్‌లను బంధించింది. అక్రమ నేరం మోపి ఉరిశిక్షలు వేసింది. ఉరికంభం ఎక్కుతూ స్పైస్ దోపిడీ వర్గాన్ని హెచ్చరించాడు. ఈ రోజు గొంతులు మూగబోతున్నాయి. మీ గొంతులు వికటాట్టహాసం చేస్తున్నాయి. కానీ మూగబోయిన మా గొంతులు వేల కార్మికుల గుండె మంటలై రగులుతాయి. అక్కడ ఇక్కడ ఎక్కడ చూసినా మీ చుట్టూ అగ్నిజ్వాలలై ప్రజ్వరిల్లుతాయి. అప్పుడు మీ దోపిడీ అంతా అంతమవుతుంది. ఇది స్పైస్ రణఘర్జన, మరణ ఘర్జన. కార్మికనాయకులను ఉరితీయడం ద్వారా వేలమందిని చరసాలలో బంధించడం ద్వారా పోరాటం ఆగిపోతున్నదని పెట్టుబడి దారీ వర్గం భ్రమించింది. కానీ కార్మిక వర్గం కన్నెర్ర చేసి దోపిడీ వర్గాన్ని సవాల్ చేసింది.

8 గంటల పని చట్టబద్ధంగా రూపుదిద్దుకుంది. చికాగో వీరులు చిందించిన రక్తం చరిత్ర గతిని మార్చివేసింది. 8 గంటలు పనినే గాదు మరెన్నో హక్కులను యూరప్, అమెరికా ఖండాలలోని కార్మిక వర్గం పోరాడి సాధించుకుంది. అనేక దేశాలలో కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి. వాటన్నింటిని సమన్వయ పరిచేందుకు అంతర్జాతీయ సంస్థ అవసరమైంది. మార్క్స్ మరణాంతరం 1889లో ఏంగెల్స్ నాయకత్వాన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు కార్మిక సంస్థ స్థాపన జరిగింది. ఆ ప్రారంభపు మహాసభ చికాగో పోరాట యోధులకు అంజలి ఘటించింది. ఆ పోరాట స్మృతి చిహ్నంగా చికాగో విజయ సంకేతంగా ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరపాలని విజ్ఞప్తి చేసింది. దేశదేశాలను వశం చేసుకున్న సామ్రాజ్యవాదులు ఆయా దేశాలలోని శ్రమను, శ్రమ శక్తిని, సంపదను కొల్లగొట్టారు. ప్రపంచాన్ని పునర్విభజన చేసుకోవాలని దుష్టసంకల్పంతో ప్రపంచ యుద్ధానికి తలపడ్డారు. అందులో రష్యా నేలుతున్న జార్ చక్రవర్తులు, అదనపు దేశాలను కబళించాలని అర్రులుచాచి యుద్ధంలో నిమగ్నులయ్యారు. సామ్రాజ్యవాదులు తలపెడుతున్న యుద్ధాన్ని వివిధ దేశాలలో అంతర యుద్ధాలుగా మార్చి దోపిడీ వర్గాలను గద్దెదించాలని విప్లవ శక్తులకు పిలుపునిచ్చాడు కామ్రేడ్ లెనిన్. 1917 అక్టోబర్ నెలలో రష్యాలో మహానేత లెనిన్ నాయకత్వాన విప్లవ శక్తులు విజృంభించి జార్ పాలనను కూల్చి విజయభేరి మ్రోగించారు. అది మహావిప్లవమై నిలిచింది. అక్టోబర్ విప్లవం దోపిడీ వ్యవస్థపై వేచిన గొడ్డలిపెట్టు.

విప్లవ క్రమంలో తొలివెట్టు. శ్రమజీవులు ఏర్పరచుకున్న తొలి సోషలిస్టు రాజ్యం. అధికారాన్ని చేపట్టిన వీరసోవియట్ కార్మిక వర్గం ప్రపంచ పీడిత, తాడిత శ్రమజీవులందరికీ సందేశం పలికింది. సోవియట్ యూనియన్ సామ్రాజ్యవాదుల గుండెల్లో బల్లెం అయ్యింది. స్వాతంత్ర్యోద్యమాలకు అండగా నిలిచింది. హిట్లర్, ముస్సోలిన్, ఫాసిస్ట్ రక్కసుల కోరలు పీకి సమాధి కట్టింది. శ్రామిక వర్గం చిందించిన రక్తం ప్రగతికి మార్గం అయ్యింది. ప్రపంచ విప్లవ క్రమానికి మహా ప్రస్తావన మయ్యింది. అయినా ఈ నాటికీ కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర, ఉండటానికి గూడుకు నోచుకోలేకపోతున్నారు. పెరిగే ధరలకు ఎంతోకాలం, ఇంకెతంతకాలం అంటూ? అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నాడు. ఇంతలో మన మేడే వచ్చింది. కులం, మతం, వర్గం, భాషలకు అతీతంగా అందరూ ఒక్కటిగా పలికే రోజు ప్రపంచ కార్మికులారా ఏకం కండోయ్ అని ముక్తకంఠంతో పిలిచేరోజు.

భుజం, భుజం కలిపి జనం కధం, కధం కలిపేరోజు. ప్రగతి బాటలో కాంతిపథంలో పురోగామి శ్రామిక వర్గం శబధం చేసేరోజు. కలాలు, గళాలు ఒకటిగాచేసి విజయగీతికలు పాడేరోజు. అక్రమదారుల దురాక్రమముపై విప్లవ శంఖం పూరించిన రోజు. ఎంతటి మూల్యాన్ని చెల్లించైనా మొత్తం విశ్వాన్ని కాపాడుతాం అని పిడికిలి బిగించి సమైక్య నినాదం చేసే రోజు. ఈ రోజేమేడే.

# పునర్విశంఖుస్థాపన

**- గంటా సాయిబాబా -** వాస్తు పరిశోధకులు,
సిద్ధాంతి, సెల్ : 9848340130

పునర్విశంఖుస్థాపన అనగా ఇదివరలో శంఖుస్థాపనచేసి దాని ఆయుర్ధాయము పోయిన తర్వాత మరలా చేయునది పునర్విశంఖుస్థాపన అందురు.

ఒక పాత గృహమునకు అనగా ఆయుర్ధాయము చెల్లిన గృహములకు 40, 50, 60, 70 సం॥ల వరకు వాడిన గృహములకు, లేనిచో శంఖుస్థాపన చేసి ఆగిపోయిన గృహములకు లెంటల్ లెవల్, పిల్లర్స్, స్లాబులు వరకు ఆగిపోయిన గృహములకు ఈ పునర్విశంఖుస్థాపన చేయించి మరలా మొదలుపెట్టవలయును.

1. పాత గృహములు, షాపులు, మిల్లులు మొదలగునవి.

2. శంఖుస్థాపన లేకుండా కట్టిన గృహములకు, షాపులకు, మిల్లులకు మొదలగువానికి.

3. అపార్ట్‌మెంట్స్ కొత్తవి, పాతవి అనగా మొత్తం అపార్ట్‌మెంట్‌కు ఈశాన్య మూల శంఖుస్థాపన చేసి ఉంటారు కాబట్టి మనము తీసుకొన్న అపార్ట్‌మెంట్ (పోర్షన్) ఈశాన్య మూల 2 అంగుళములు 6×6 అంగుళములు గాడి కొట్టించి గదికి ఉత్తరం, తూర్పు గోడకు గాని ఈశాన్య భాగం వచ్చులాగా గోడను తొలిచి ఈ యంత్రములు 5×5 అంగుళములు ఆ గోడలో భిగించిన యెడల ఆ యొక్క పోర్షన్‌కు శంఖుస్థాపన పవర్ వచ్చును.

**అసలు పునర్విశంఖుస్థాపన ఎందుకు చేయాలి?**

మనము నివసించు గృహముకాని, షాపులు కానీ, మిల్లులు కాని ఈ క్రింది విధముగా ఉన్నచో పునర్విశంఖుస్థాపన తప్పక చేయించవలయును.

నివసించు గృహములో అనారోగ్యములు, దీర్ఘకాలిక రోగములు, ధననష్టములు, అకాల మృత్యువులు, శత్రువర్గము పెరుగుట, అపనిందలు పడుట, వ్యాపార నష్టములు, దివాలా తీయుట, సంతాన నష్టములు, కోర్టులు మనము మంచిగా ప్రవర్తించిననూ ఇతరులు మనలను విరోధులుగా భావించి కోర్టులకు పోలీస్ స్టేషన్‌లకు తిప్పుట, మనము ఏ వ్యాపారము చేసిననూ నష్టములు వచ్చుట జరుగుచున్న యెడల వాస్తు సిద్ధాంతికి చూపించి నివారణకు ప్రయత్నములు చేయవలయును. అలా లేనిపక్షములో తప్పక పునర్వి శంఖుస్థాపన చేయించవలయును. ఈ బాధలు పాత గృహములకే కాదు. మనము శంఖుస్థాపన చేసినది మొదలు ఆ గృహము పూర్తి అయినంతవరకు ఏ విధమైన ఆటంకులు కలగనిచో ఏమీ లేదు. గృహము పూర్తి అయిన తరువాత చిన్న చిన్న సమస్యల వల్ల కూడా ఏమీ లేదు. గృహము పూర్తి అయిన తర్వాత వాస్తు దోషములు ఉన్నవి అని తెలిసి కొంత భాగంకానీ, గోడలు గదులు పగలకొట్టి మరలా కట్టుచున్నారు. అలా చేస్తే దానిలో



కొంతశక్తి నశించును కావున దానికి పునర్విశంఖుస్థాపన చేయించవలయును. ఆ గృహములో గృహ ప్రవేశము చేసిననూ, చేయకపోయినను దానిలో కొంతశక్తి పోతుంది కావున మరలా పునర్విశంఖుస్థాపన చేయవలయును.

అలాగే పాతగృహములు మార్పులు చేసినప్పుడు పునర్విశంఖుస్థాపన చేసి ఆ గృహమందు చేరవలయును.

కొందరు గృహమును కొని రంగులు వేసి దానిలో గృహ ప్రవేశము చేయుచున్నారు. అది కూడా తప్పు. గృహము కట్టిన యజమాని అమ్ముచున్నాడు. అంటే దానిలో కొంతవాస్తు దోషము ఉన్నట్లే. కావున గృహమును కొని వారి గోత్రనామములతో మరలా పునర్విశంఖుస్థాపన చేసిన యెడల మంచి జరుగును. లేనిచో వారిలాగా బాధలు పడి మనము కూడా అమ్మవలసి రావచ్చును. లేక అనేక కష్టములు కలుగవచ్చును.

పునర్విశంఖుస్థాపనకు మూడు యంత్రములు కావలయును.

**1. మత్స్య యంత్రము :**

ఇది వాస్తు దోషములు తొలగించి గృహము యొక్క ఆయుర్ధాయమును పెంచును.

**2. శ్రీకూర్మయంత్రము :**

ఇది నీటి యొక్క పారుదల దోషములను, అనారోగ్యములు నుండి రక్షించును.

**3. కుబేర యంత్రము :**

ఇది ధనహాని నుండి రక్షించుటయే గాక అది అనవసరమైన ఖర్చులు నివారించును. సౌభాగ్యములు, ధనలాభములు కలుగజేయును.

పై యంత్రములను 5×5 అంగుళములు రాగి రేకుపై చెక్కి యంత్రములకు కస్తూరి, గోరోజనము, జవ్వాది, సింధూరం, కుంకుమ పువ్వు మొదలగు సుగంధద్రవ్యములతో లేపనము చేసి పాలు, కొబ్బరినీళ్ళతో సుద్దిచేసి గృహ యజమాని యొక్క గోత్ర నామములతో ప్రాణ ప్రతిష్టచేసి గృహము యొక్క యజమాని నామ నక్షత్రమున శుభలగ్నము నందు పునర్విశంఖుస్థాపన చేయవలయును.

పైన చెప్పిన పునర్విశంఖుస్థాపన విధానము ఖర్చుతో నియమనిష్టలతో కూడియున్నది. కావున మంచి పండితులను, సిద్ధాంతులను సంప్రదించి పునర్విశంఖుస్థాపన చేయించిన యెడల మరలా ఆ గృహములు, మిల్లులు, షాపులు, అపార్ట్‌మెంటు ప్లాట్స్ మొదలగు వానికి శుభములు. ధనదాన్య భోగభాగ్యములు ఆయుః ఆరోగ్యములు కలుగును. ఆయుర్ధాయము పెరుగును.

*****

## 'రామే' బాణం



చీకట్లు చీల్చుకుంటూ విస్తరించే వెలుగు
వెలుగు బాణాలు సంధించుకుంటూ భళ్ళుమనే వేకువ
నిశ్శబ్ద విప్లవానికి, విశ్వవ్యాప్త చైతన్యానికి ప్రతీకలు
ఈ వెలుగు వెనుక ఈ వేకువ వెనుక గాథ నిగూఢ నేపథ్యం చీకటి
మూలాలు ఛేదించే సునిశిత అధ్యయనం
వెలుగులా వేకువలా ఆమె రాజకీయ రగం మీదకి హఠాత్తుగా దూసుకువచ్చారు.
జాతీయ అంతర్జాతీయ వేదికల మీద ఆమె చూపుతున్న అసమాన
ప్రతిభ ప్రజా సమస్యలపై ఆమె ప్రదర్శిస్తున్న సమగ్ర అవగాహన
దిగ్గజాల వంటి ప్రముఖులనే ఆశ్చర్యచకితులను చేస్తున్నాయి.

ఇందుకు కారణం ఆమె పాటించిన క్రమశిక్షణ, విజ్ఞాన సముపార్జనలో ప్రజల స్థితిగతులను అవగతం చేసుకోవడంలో ఆమె చూపిన శ్రద్ధాసక్తులు, ఆమెలోని నిజాయితీ, నిరాడంబరత, నిగర్వితనం అసాధ్యాలెన్నింటినో ఆమెకు సుసాధ్యాలు చేశాయి. అహంకారం ఆవంత కూడా లేని ప్రతిభావంతులకు సముద్రం పిల్లకాలువ మాదిరిగా, విషం కక్కే మహాసర్పం పూలదండ మాదిరిగా మారి అదుపాజ్ఞలలోకి వస్తాయి. వారి చేతుల్లో పాషాణం మట్టిముద్దగా అమరుతుంది. శ్రీమతి పురంధరేశ్వరి విషయంలోనూ అదే జరిగింది. నిరంతర అధ్యయనశీలి కావడమే ఆమె విజయరహస్యం. అన్నింటికీ మించి నిరుపేదల పెన్నిధి. ఆంధ్రుల గుండె గుడిలో కొలువున్న దేవుడు విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు నచ్చిన మెచ్చిన కుమార్తెగా, మంచితనానికి, ఆచితూచి అడుగు వేసే సంతులన రాజకీయ వివేకానికి మారుపేరైన దగ్గుబాటి వెంకటేశ్వరరావు భార్యగా ఆమె అలవర్చుకున్న అనితరమైన క్రమశిక్షణ, వాస్తవిక దృష్టి మిక్కిలిగా ప్రజాహిత చింతన ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చాయి.

ఎన్.టి.ఆర్. ఠీవి, మోది వాగ్ధాటి పుణికిపుచ్చుకున్న పురంధరేశ్వరి కోసం మరెన్నో ఉన్నతమైన పదవులు గురుతర బాధ్యతలు ఎదురుచూడటం అత్యంత సహజం.

# జన్మదిన శుభకామన

కవిత



ప్రజాసేవలో పారమార్థికత
పరిపాలనలో పారదర్శకత
నీతి తప్పిన నేటి రాజనీతిలో
నిజాయితీకి నిజమైన నిలువుటద్దం
సాధికారత సాధించిన
మహిళా మేధస్సుకు మరో రూపం
తెలుగు వెలుగుకు ప్రతిబింబం
తెలుగు పలుకుకు ధ్వజస్తంభం
తెలుగుపడుచు ప్రతిభకు ప్రతిపదార్థం
తెలుగు భాష ధిషణకు తాత్పర్యం
తెలుగు జాతి రీవికి అసలు సిసలు సంకేతం
తెలుగు ఖ్యాతి ఘనతకు నిండైన నిర్వచనం
ఆంధ్రుల ఆరాధ్యదైవం
నందమూరి తారక రామారావు గారి తనుబింబం
సాత్త్విక రాజకీయ ప్రతిరూపం
దగ్గుబాటి వేంకటేశ్వరరావు గారి అనుబింబం
శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరి
గారికి
ఆదరాభిమానాలతో...
జన్మదిన శుభాకాంక్షలు

